
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 21-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:300 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కేంద్రంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఫైర్

కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# దేశమంతా సన్నబియ్యం పంపిణీ చేయండి

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

- దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా
- ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుంది
- దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలి

**హైదరాబాద్,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రితో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అంశంపై వివరించారు.ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్టుగా దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో అవసరమైతే సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.




## హెచ్1-బీ వీసాలపై యూటర్న్..

- విదేశీ టెక్ నిపుణులను అమెరికాకు స్వాగతిస్తామన్న ట్రంప్
- అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకే ఈ నిర్ణయమని స్పష్టీకరణ
- తన వైఖరిపై సొంత పార్టీ నుంచే వ్యతిరేకత రావొచ్చని వ్యాఖ్య

**నవంబర్20,(నిజం చెప్తుతాం)**

వలసల విషయంలో తన కఠిన వైఖరికి భిన్నంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని టెక్నాలజీ పరిశ్రమల అభివృద్ధికి విదేశీ నిపుణుల అవసరం ఎంతో ఉందని, అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకు వేలాది మందిని ఆహ్వానిస్తానని ఆయన స్పష్టం చేశారు. చట్టబద్ధమైన వలసలను తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తానని తెలిపారు.

## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో ఊరట

- ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పీఎస్‌లో కేసు నమోదు
- కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

**హైదరాబాద్,నవంబర్20,(నిజం చెప్తుతాం)**



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

## విరాళాల పేరిట మోసం

- భక్తులను అప్రమత్తం చేసిన టీటీడీ
- మోసపూరిత సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దని భక్తులకు టీటీడీ సూచన

**అమరావతి,నవంబర్20,(నిజం చెప్తుతాం)**




భక్తులను తప్పుదోవ పట్టించి విరాళాలు సేకరిస్తున్న కొన్ని సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు.




## ఆధార్ దుర్వినియోగానికి చెక్

- ఆధార్ కార్డుపై ఫొటో, క్యూఆర్ కోడ్ మాత్రమే ఉండేలా మార్పులు
- వ్యక్తిగత వివరాల దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యమన్న 'ఉడాయ్'

**న్యూఢిల్లీ,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

ఆధార్ కార్డు స్వరూపం త్వరలో పూర్తిగా మారనుంది. కార్డుపై ఇకపై కేవలం ఫొటో, క్యూఆర్ కోడ్ మాత్రమే కనిపించనున్నాయి. వ్యక్తిగత సమాచార దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) సీఈఓ భువనేశ్ కుమార్ వెల్లడించారు.

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం..హాజరైన మోదీ, చంద్రబాబు
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు



**నవంబర్20,(నిజం చెప్తుతాం)**

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.

## ఒకేసారి 130 మందికి ప్రమోషన్లు

- పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు
- ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్
- ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి



**హైదరాబాద్,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది.వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు.2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు.



## ఏపీకి పొంచి ఉన్న మరో తుఫాన్ ముప్పు

- ఈనెల 22న బంగాళాఖాతంలో అల్పపీడనం
- రాష్ట్రంలో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్ష సూచన
- కోత దశలో ఉన్న వరి పంటపై రైతుల్లో ఆందోళన

**అమరావతి,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

రాష్ట్రంలో వరి పంట కోతలకు సిద్ధమవుతున్న తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈనెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి, అది క్రమంగా బలపడి తుపాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంకేతాలు ఇవ్వడంతో అన్నదాతలు కలవరపడుతున్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు

### ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌పై చార్జిషీట్‌కు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరులపై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ



పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

## నిమిషాల వ్యవధిలోనే ముగిసిన విచారణ

- సీబీఐ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు చేరుకున్న జగన్
- అక్రమాస్తుల కేసులో సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
- ఏ1గా పిలవగానే కోర్టు హాల్లోకి వెళ్లి సంతకం చేసిన వైనం
- విచారణ అనంతరం లోటస్ పాండ్ నివాసానికి తిరుగుపయనం



**హైదరాబాద్,నవంబర్20,(నిజం చెప్తుతాం)**

ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత జగన్ తొలుత వెయిటింగ్ గదిలోకి వెళ్లారు. విచారణ ప్రారంభం కాగానే, కోర్టు సిబ్బంది 'ఏ1 వైఎస్ జగన్మోహన్ రెడ్డి' అని పిలిచారు. వెంటనే ఆయన కోర్టు హాల్లోకి ప్రవేశించి, న్యాయమూర్తికి నమస్కరించారు. అనంతరం, న్యాయమూర్తి సూచన మేరకు హాజరు పట్టికలో సంతకం చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఏజేఆర్ ఆర్థిక సహాయం

వలిగొండ నవంబర్ 20 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బుంగమట్ల లక్షమమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతురాలి కుటుంబానికి గురువారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ఏజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్20 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి,శివదీక్ష మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. 11వ రోజైన గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కానుగు నర్సింహ-పర్వతమ్మ దంపతులు,వారి కుమారులు సాయిరాం,శివరాం,రఘురాం,లతో కలిసి స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందారపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,ఉప్కాగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.







# అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్,నవంబర్20(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ వద్ద గరువారం రోజు అమావాస్య సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ పాల్గొని,తన చేతులు మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ... అమావాస్య రోజున అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. నా చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం తన జన్మ ధన్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్ గుప్తా,తడకమళ్ళ శ్రీను,దాచేపల్లి శ్రీనివాస్ రాజు,విజయ్,ఊర కృష్ణమూర్తి,నీలా రమేష్,సముద్రాల సత్యనారాయణ,గోరంటి నరసింహారాజు,జి.వెంకన్న,రవి జ్యువెలర్స్ శోభన్ బాబు,అశోక్,తోట యాదయ్య,సాయి,వందనం చంద్రయ్య,మంచికంటి రమేష్ గుప్తా,సూర్యనారాయణ,దాచేపల్లి సుధాకర్,కృష్ణ,సింగర్ కొండ శ్రీను,దాచేపల్లి రఘు,ఉర రవి,కామిశెట్టి వెంకన్న,సాయి కేటరింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

వలిగొండ నవంబర్ 20 (నిజం చెపుతాం) విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ ప్రజలు ప్రతిరోజు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడపాల్సి వస్తుంది. మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీలోని మద్దెల వెంకటేశం ఇంటి ముందు ఉన్న కరెంటు స్తంభం విరిగి ఒకవైపు వంగి ఉండి దాదాపు సంవత్సరం గడుస్తున్నా... విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఏ క్షణాన కూలి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

చౌటుప్పల్,నవంబర్20 (నిజం చెపుతాం):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడిన మహానేత,తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన మహనీయుడు,దివంగత నేత మాజీ మంత్రివర్యులు,రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి నవంబర్ 20న అతని 89వ జయంతి వేడుకల సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన అభిమానులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు పండ్లు,బెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్సర్ కిరణ్ గౌడ్,పరశురాం,పారా శ్యామ్,తాళ్ల రమేష్ గౌడ్,శ్యామల చింటూ,వెల్కంపల్లి లక్ష్మణ్ , పవన్ , వంశీ ప్రకాష్ , శ్రీకాంత్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుడు దేవి యాదగిరికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళి

ఆలేరు నవంబర్ 20 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని 4వ వార్డు కాటమయ్య బస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవి యాదగిరి గారు ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం తెలిపారు. ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ. ఎజాస్, నీలం వెంకటస్వామి, ఎం.ఎస్. విజయ్‌కుమార్, కాశీ మల్ల అదురుశిరావు, కాసుల భాస్కర్, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్దులు, ఆలేటి పండు, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి రాము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

మునుగోడు నవంబర్ 20 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో బి ఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ శాసనసభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారగొని అంజయ్య గౌడ్, పాల్వాయి యాదగిరి రెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, ఈద శరత్ బాబు, ఎడవెల్లి సురేష్, దుబ్బరాజు, మార్తమోహన్ రెడ్డి, మల్లేశం, జిట్టగోని మల్లేష్ యాదవ్, సురిగిలింగ స్వామి, సురిగి రవి, వెంకన్న, వనం లింగయ్య తదితరులు పాల్గొన్నారు...



# రేవణపల్లి ఎస్సీకాలనీలో విద్యుత్ ప్రమాద భయం..

భూదాన్ పోచంపల్లి,నవంబర్ 20 (నిజం చెపుతాం):- యాదాద్రి భువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రేవణపల్లి గ్రామంలోని రెండోవార్డు, ఎస్సీ కాలనీలో విద్యుత్ ప్రమాదము జరిగే అవకాశం ఉంది. ఈ కాలనీలో నూనె లక్ష్మీనారాయణ ఇంటి ముందు ఉన్న ఇనుప విద్యుత్ స్తంభంపై తీగలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి.

**ప్రధాన సమస్యలు:-**

స్తంభానికి ఉన్న మూడు విద్యుత్ వైర్లలో ఒక వైరు తెగిపోయి,ఇనుప స్తంభంపై ప్రమాదకరంగా వేలాడుతోంది.


**ప్రమాదకర పరిస్థితి:-**

ఇనుప స్తంభంపై వేలాడుతున్న ఈ తీగలు ఎప్పుడు తెగిపడతాయో, లేదా షార్ట్ సర్క్యూట్ అవుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు ఆడుకునే సమయంలో ఈ ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది.

**అధికారుల నిర్లక్ష్యం:-**

ఈ పరిస్థితిపై స్థానికులు పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తెగిపోయిన విద్యుత్ వైరును వెంటనే సరిచేసి, ప్రమాదకరంగా ఉన్న తీగలను తొలగించి, ఇనుప స్తంభాన్ని తొలగించాలి. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రేవణపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు..



# పట్టణంలో పందుల సంచారం నిషేధం

**- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

ఆలేరు, నవంబర్ 20 (నిజం చెపుతాం)ఆలేరు పురపాలక పరిధిలో ఇటీవల పందులు పట్టణంలో స్వేచ్ఛగా సంచరించడం వల్ల రైతులకు తీవ్ర పంట నష్టం జరిగి అలాగే ప్రజలు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంతో గురువారం రోజున పురపాలక సంఘ కార్యాలయంలో పందుల పెంపకదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో పట్టణ పరిశుభ్రత,ప్రజా ఆరోగ్యం మరియు భద్రత దృష్ట్యా పందులను ప్రజలు నివసించే కాలనీలు,వీధులు,మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రధాన రోడ్లలో సంచరించనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పెంపకదారులకు పురపాలక అధికారులు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఈ ఆదేశాలను పాటించని వారి పై మున్సిపల్ చట్టం2019 ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే జరిమానాలు,పందుల స్వాధీనం,లైసెన్స్ రద్దు వంటి చర్యలకు కూడా వెనుకాడబోమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ బి.శ్రీనివాస్,మేనేజర్ జగన్ మోహన్,ఇంచార్జ్ ఎస్.ఐ ఎస్. స్వామి తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్ప మాలాధారణ హిందువులను అందరిని ఐక్యమత్యం చేస్తుంది





**- మాజీ ఎంపీటీసీ బోయ ఇందిర-సంజీవ**

చౌటుప్పల్,నవంబర్20(నిజం చెపుతాం):శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో 20/11/2025 గురువారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరనను పంతంగి మాజీ ఎంపీటీసీ బోయ ఇందిర-సంజీవ దంపతులు,వారి కుమారులు అఖిల్ కుమార్,మణికంఠ వర్మ కుటుంబ సభ్యులు గురువారం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ.. అయ్యప్ప మాల హిందువులను అందరిని ఐకమత్యం ఉండటానికి దోహద పడుతుంది. కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని స్వామి అని సంబోధిస్తూ కలిసి మెలిసి ఉంటారు. అయ్యప్ప స్వామి దయతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండి ప్రతి ఒక్కరిని చల్లగా కాపాడాలని అయ్యప్పను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, జంగయ్య గౌడ్,బోయ అంబేద్కర్,డా.చినుకని శివ ప్రసాద్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,సుక్క సుదర్శన్,ఉప్కాగుల నాగరాజు,కుంటల శశికాంత్, పాలకూర్ల జంగయ్య గౌడ్,పాశం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ కనకదుర్గ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

చర్ల నవంబర్ 20 (నిజం చెపుతాం) ఎంపిడిఓ కార్యాలయం సమీపం గుట్టపై వెలసిన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఎన్నిక పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా గురువారం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస్. కోరం నాగరాజు. సుబ్రహ్మణ్యం. కోరం ప్రభావతి. ప్రధాన కార్యదర్శిగా. రైతు నరసింహారావు. ఉప కార్యదర్శులుగా ఎం.వి. వీరా చారి.ఎస్. రిషికుమార్.కోశాధికారిగా తంగిళ్ళపల్లి శంఖరాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఇకపై ఆలయ నిర్వహణ పనులలో కమిటీ సభ్యులందరం చర్చించుకొని కార్యక్రమాలను నిర్వహిస్తామని పెద్దల ముందు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నల్లపు దుర్గాప్రసాద్ చీమలమర్రి మురళీకృష్ణ. చింతా నాగబాబు దొడ్డి తాతారావు. కోదండ రామయ్య. విజయ్ కుమార్ నాయుడు. ఎడారి రమేష్. మడకం పద్మజ మహిళలు పాల్గొన్నారు.



## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అంతర్జాతీయ జర్నలిస్ట్ డే వేడుకలు

**- భద్రాద్రి జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్న కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు**
**- నిజం చెపుతాం తెలుగు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ ఘన సన్మానం**
**- జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాము లాంటిది : సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు**
**- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి : మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**
**- వాట్సప్ వార్తలకు ఎవరు స్పందించవద్దు. జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ

కొత్తగూడెం నవంబర్ 20 (నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పిఆర్ ఫంక్షన్ హాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నవంబర్ 19న అంతర్జాతీయ జర్నలిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామాలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ జర్నలిస్ట్ డే వేడుకలు జరుపుకోవటం ప్రతి ఒక విలేకరి బాధ్యత .తమ విధులను నిర్వర్తిస్తూ ప్రాణాలను అర్పించిన జర్నలిస్టుల జ్ఞాపకాలకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు. జర్నలిజం అనేది కత్తి మీద సాములాంటిదని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి డిస్టిక్ రిపోర్టర్స్ ను ఒక్కటిగా చేసి క్లబ్ ఏర్పరచడం అనేది చాలా గొప్ప విషయం అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమారును, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అభినందించినారు..ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కార మార్గాన్ని చూపించే ఏకైక వ్యక్తి జర్నలిస్టు అని అన్నారు.అవసరమైన సమాచారాన్ని అందించే బాధ్యత వారిపై ఉంది. అందువల్ల వారి ప్రయత్నాలను గుర్తించడానికి ఒక రోజు ఉండటం చాలా ముఖ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ అదనపు మెజిస్ట్రేట్ రాజమల్లు మాట్లాడుతూ ఇంతమంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లను ఏర్పాటు చేసి ఒక తాటిపైకి తీసుకురావడం అభినందనీయమని ఫోర్ పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కృషి చేస్తున్న జర్నలిస్టులకు అభినందనలు తెలియజేసిన రాజమల్లు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ... సంస్థ నుంచి ,ప్రభుత్వం నుంచి గాని పత్రిక రంగంలో పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టులకు వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూట గడవని పరిస్థితి ఉన్న ఎందరో నిజాయితీ పరులైన విలేకరులు ఉన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే కనీసం హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ పాలసీ ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ కూడా పత్రిక రంగంలో రాణించాలంటే నేటి మెలకువలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. వాట్సాప్ లలో వచ్చిన వార్తలను ప్రచురించకుండా సొంత కంటెంట్తో వార్తలు తయారుచేసి విలువలను పెంచాల్సిందిగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లను కోరినారు. అందరం ఏకతాటిపై ఉంటూ ఒకరికి ఒకరు తోడుగా ఉండాల్సిన అవసరం ఉన్నదని ఎందరో మహానుభావులు ప్రెస్ క్లబ్బును విచ్చినం చేయాలని చూస్తున్నారని ఎవరిని అడిగి ప్రెస్ క్లబ్ ను పెట్టుకోవాల్సిన అవసరం లేదని నీతి నిజాయితీతో ఉంటూ ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటూ ముందుకు వెళ్లడమే నా కర్తవ్యం అని ఎవరెన్ని కుతంత్రాలు పన్నిన ఏమి చేసేది లేదని ఏమి చేయలేరని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం భద్రాద్రి జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్న కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నిజం చెపుతాం తెలుగు దినపత్రిక అక్కినపల్లి సత్యనారాయణ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో 42 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు ను శాలువాతో సన్మానించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ మెమొండోను అందజేయడం జరిగింది. అనంతరం అందరు రిపోర్టర్లు విందును స్వీకరించారు ఈ సందర్భంగా వి 5 న్యూస్ ఛానల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డొంకన చంద్రశేఖర్ కు డిసెంబర్లో హైదరాబాదులో అవార్డు అందుకోబోతున్న సందర్భంగా ముందుగా చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ కార్యదర్శి సతీష్ జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ముత్యాల రాజేష్ జిల్లా ప్రెస్ క్లబ్ ట్రెజరర్ శెట్టి గోపి జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్ టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ ,కమల రాణి కొచ్చెర్ల. టాటా ఏ ఐ ఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్.(లీడర్)కొత్తగూడెం బ్రాంచ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ మీడియా టుడే వాసు నల్ల సమాచారం లెనిన్ మరియు అశ్వరావుపేట దమ్మపేట మణుగూరు భద్రాచలం చర్ల సుజాతనగర్ బూర్గంపాడు అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ కొత్తగూడెం నుండి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పలు పత్రికలలో పనిచేస్తున్న రిపోర్టర్లు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.









## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

**- అభ్యసన ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలవండి**
**- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**



తిరుమలాయపాలెం నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుబ్లేడ్ నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్) వర్షపు నీటిని నిలువ చేసుకొని ఇంకుడు గుంటలు మరియు ఔషధ మొక్కల గార్డెను మరియు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసేటువంటి విధానముగల యూనిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులతో యంగ్ ఎర్త్ లీడర్స్ తో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఆయా బాధ్యతను స్వీకరించే యంగ్ ఎర్త్ లీడర్స్కు బ్యాడ్జి అందించి అభినందించారునో ప్లాస్టిక్- ప్లాస్టిక్ వద్దు అనేది మననుంచే మొదలు కావాలని ఈ పాఠశాల నుంచి విద్యార్థి ఎక్కడికి ఏ షాప్ కు బజారుకు వెళ్లిన చేతి సంచి తో మాత్రమే వెళ్లాలని ఎక్కడా ఒక ప్లాస్టిక్ కవర్ ని కూడా నేను తీసుకోను అనే విధంగా గ్రామంలో అందర్నీ చైతన్యవంతులను చేయాలని కోరారు అనంతరం పిల్లల ప్రతిజ్ఞకు ముచ్చటపడిన జిల్లా విద్యాశాఖ అధికారి ఈ పాఠశాలలో ఉన్న అందరు విద్యార్థులకు అంటే 120 మంది పిల్లలకు తమ సొంత ఖర్చులతో స్టీల్ వాటర్ బాటిల్స్ ని కొనిపెడతారని హామీ ఇచ్చారు అదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొనివాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు గారిని సూచించారుఅదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొనివాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు గారిని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి యంగ్ ఎర్త్ లీడర్స్ నిర్వాహకులు యానాల వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలి

సోమాజిగూడ, నవంబర్ 20(నిజం చెప్తాం): పోలీస్ శాఖలోని అన్ని విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. టిజిఎల్పిఆర్బి బోర్డుకి ఆల్రెడీ వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది కలిసిన మంత్రులు అందరికీ కూడా వినతి పత్రాలు ఇచ్చారు ఆయన స్పందన లేదు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, నిరుద్యోగులను ఆదుకుంటామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఆ తర్వాత నిరుద్యోగులను నమ్మించి గొంతుకోసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలల వుతున్నా ఒక్క పోలీస్ ఉద్యోగం భర్తీ చేయలదేని విమర్శించారు. నోటిఫికేషన్లో వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని కోరారు. అలాగే జీవో నంబర్ 46ను పూర్తిగా రద్దుచేసి, లాంగ్జాంప్ను 3.8 మీటర్లకు తగ్గించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని జేఏసీ ప్రతినిధులు ఆకాశ్, శంకర్ , వంశీ ,నవీన్ పట్నాయక్. శింబునాయక్ , చెర్రీ ప్రవీణ్ ,సందీప్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## హైమత్‌నగర్‌లో కలుషిత మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - నూతన పైప్‌లైన్ ఏర్పాటు



అంబర్పేట్: నవంబర్20( నిజం చెపుతాం ) అంబర్‌పేట్ డివిజన్ హైమత్‌నగర్‌లో గత ఏడాది రోజులుగా తీవ్రంగా కొనసాగుతున్న కలుషిత మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రాంతంలో నెలకొన్న సమస్యపై పలు మార్లు పరిశీలనలు నిర్వహించిన అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు వాటర్ వర్క్స్ జిఎం దృష్టికి తీసుకువెళ్లారు.సంబంధిత శాఖల చొరవతో హైమత్‌నగర్‌లో నూతన మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపట్టబడి, సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా ప్రాంతంలో కలుషిత నీటి సమస్య తీవ్రంగా పెరిగింది. ఎమ్మెల్యే గారి సహకారంతో, వాటర్ వర్క్స్ అధికారుల స్పందనతో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు పూర్తయింది," అని తెలిపారు.పైప్‌లైన్ ప్రారంభ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ మోసిన్, మహమ్మద్ అజార్, డాక్టర్ మహమూద్ పాషా, షేక్ శంషుద్దీన్, ఎం.డి. యూనిస్, ఎం.డి. షకీల్ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

## ముత్యాలమ్మనగర్‌లో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భూమి పూజ



**- గ్రామాభివృద్ధికి చేయూత**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించిన బల్లెం సురేష్, హరి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ

మణుగూరు నవంబర్ 20 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం : ముత్యాలమ్మనగర్ గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణం ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు దోహదం చేస్తుందని అన్నారు. కొత్త భవనం గ్రామ పరిపాలనను సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎం పి ఓ వెంకటేశ్వర్లు, డి ఈ వాస్య నాయక్, ఏ ఈ వంశీ, కరెంట్ ఏఈ ఉమా రావు, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, సురేష్, హరి, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, ఐ ఎన్ టి యు సి మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షుడు రహీం పాషా, 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఈనెల 23న పీస్ 5కే రన్ జెండా ఊపి ప్రారంభించనున్న న్యాయమూర్తి విజయ్ సేన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్

సోమాజిగూడ, నవంబర్ 20(నిజం చెప్తాం): ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఈనెల 23న పీస్ 5కే రన్ ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రన్ కు సంబంధించిన కరపత్రాన్ని శ్రీధర్ యాలాల, మోడల్ మీను సింగ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించడంతోపాటు ప్రపంచం మొత్తం శాంతి సామరస్యాలతో కొనసాగాలని ఈ రన్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 23న నెక్లెస్ రోడ్ లో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి విజయ్ సేన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. బతుకమ్మ కుంట నుంచి ప్రారంభమయ్యే రన్ పీపుల్స్ ప్లాజా కు చేరుకొని తిరిగి బతుకమ్మ కుంటకు చేరుకుంటుందని తెలిపారు. రన్ లో విజయం సాధించిన మొదటి ముగ్గురికి నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను అందజేస్తామని తెలిపారు. రన్ లో పాల్గొన్న దంచినవారు 7842893344, 7207827160 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియా, న్యాయవాది సత్యనారాయణ, బిజిగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవంలో సేవామూర్తి షహనాజ్ బేగంకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం




**- ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**- అడిషనల్ కలెక్టర్ విద్యా చందన**
**- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లెనిన్,**
**- అక్కినపల్లి నరేష్, వరప్రసాద్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : అశ్వాపురం నవంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వయోవృద్ధుల వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విద్యా చందనతో కలిసి సేవాభావంతో ప్రజలకు తోడుగా నిలుస్తున్న షహనాజ్ బేగంను శాలువాతో సన్మానించారు. చిన్న వయసులోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సమాజ సేవను జీవిత లక్ష్యంగా తీసుకున్న షహనాజ్ బేగం, కులమత భేదాలకు అతీతంగా ఒక వృద్ధాశ్రమాన్ని స్థాపించి నడిపిస్తూ అనేక వృద్ధులకు అండగా నిలుస్తున్నారు. ఒక్క ఇంట్లో ఇద్దరు వృద్ధులను చూడడమే ఓపిక పరీక్షగా మారే సమాజంలో, ఎంతోమందిని తన అక్కున చేర్చుకుని అమ్మలా ఆదరిస్తూ సేవ చేస్తున్న షహనాజ్ బేగం నిజమైన సేవామూర్తి అని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, అడిషనల్ కలెక్టర్ విద్యాచందన జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లెనిన్, అక్కినపల్లి నరేష్, వరప్రసాద్‌తో పాటు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక




పెన్ పహాడ్ నవంబర్ 20: (నిజం చెప్తాం న్యూస్) బుధవారం రోజు మేకల అభినవ్ స్టేడియం, నల్గొండలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (%వా+ఖీ%)ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో పెన్ పహాడ్ మండలానికి చెందిన జిల్లేపల్లి కనిష్క్, యర్రంశెట్టి రిషాంక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పొట్లపహాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జిల్లేపల్లి జానయ్య కుమారుడు జిల్లేపల్లి కనిష్క్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి లో 8వ తరగతి చదువుతుండగా, యర్రంశెట్టి గూడెంకు చెందిన పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్ కుమార్ కుమారుడు యర్రంశెట్టి రిశాంక్ అక్షర హై స్కూల్ సూర్యాపేటలో 8వ తరగతి చదువుతున్నాడు. కుడకుడ రోడ్డు సూర్యాపేట లోని %మీాఖ% ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న వీరిరువురూ ఉమ్మడి జిల్లా క్రికెట్ సెలక్షన్స్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సూర్యాపేట జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడంలో ప్రథమ భూమిక పోషించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# హలో మత్స్యకారు చలో కరీంనగర్

**- మత్స్యకారుల కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్**



హుజూర్నగర్ మండలం నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామంలో మత్స్య శాఖ కార్మిక సంఘ ఆధ్వర్యంలో నవంబర్ 25న జరిగే బహిరంగ సభ మత్స్యకారుల పోస్టర్ ఆవిష్కరణ చేసి ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం టీ యం కే యం కే యస్ రాష్ట్ర నాలుగో మహాసభలు నవంబర్ 25 26 27 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది మొదటి రోజు నవంబర్ 25న వేలాది మంది మత్స్యకారులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే బడ్జెట్లో మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా మత్స్యకారుల మధ్య కార్మికుల భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు నేటికీ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య వృత్తిపై ఆధారపడి పదిలక్షల మత్స్యకారుల కుటుంబాలు ఉపాధి పొందుతున్నారు సుమారు 5650 మత్స్య సహకార సంఘాలలో 5 లక్షల 40000 వేలు మంది సభ్యులుగా ఉన్నారు మత్స్య సంపద ఉత్పత్తికి రాష్ట్రంలో కృష్ణా గోదావరి నదులు అనేక ఉపనదులు 42,000 చెరువులు కుంటలు 62 రిజర్వాయర్లు సుమారు 7 లక్షల హెక్టార్ల విస్తీర్ణమైన జలవనులు ఉన్నాయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత భూములు ధర విపరీతంగా పెరిగి రియల్ ఎస్టేట్ మాఫియా అధికార ప్రతిపక్ష రాజకీయ దళారులు పెద్ద ఎత్తున చెరువులు కుంటలు భూములను కబ్జా చేస్తున్నారు మరోవైపు పట్టణకరణ పార శ్రామికరుణతో అనేక రకాల పెద్ద కంపెనీలు నుండి వ్యర్థ రసాయన పదార్థాలు డ్రైనేజీ నీరు నేరుగా చెరువులు కుంటల్లో కలవడంతో టన్నులు కొద్దీ మత్స్య సంపద చనిపోతుంది చాలా రకాల చేపల జాతులు అంతరించిపోతున్నాయి ఫలితంగా కోట్లాదిమంది ప్రజలకు పౌష్టికాహారం అందించకుండా పోతుంది మత్స్యకారులు మత్స్య కార్మికులు వృత్తికి ఉపాధికి దూరమవుతున్నారు మత్స్య సంపద ఎగుమతులు ద్వారా ప్రతి ఏడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలు విదేశీ ఆదాయం సంపాదించి పెడుతున్నాయి కానీ మత్స్యకారుల జీవిత భద్రతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి మత్స్యకారులు ప్రతిరోజు దినదిన గండంగా ప్రమాదకరమైన వృత్తి చేస్తున్నారు మత్స్యకారుల జీవిత భద్రతకు 20 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఎక్స్గ్రేషన్ చెల్లించాలని మత్స్యకారులందరూ బలమైన పోరాటాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా జల వనరులను కాపాడుకోవడానికి ఈ రాష్ట్ర మహాసభలలో అనేక తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోబడుతుంది కావున ఈ మహాసభలలో మత్స్యకారులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో తేనె ధనయ్య జిట్టబోయిన నాగేశ్వరరావు తేల కొండయ్య చిన్న సైదులు దోబ వెంకయ్య సీతారాములు గాలం కోటేష్ దోబ సైదులు లింగమ్మ సోవమ్మ తదితరులు పాల్గొన్నారు

# కదం తొక్కిన గిరిజనం




**- తాసిల్దార్ కార్యాలయం ముందు సంస్కృతి**
**- సాంప్రదాయాలతో నిరసన...**
**- జీవించే హక్కును కాల రాస్తున్న ప్రభుత్వాలు...**
**- మౌలిక సదుపాయాలు కల్పించే వరకు సమరశీల పోరాటాలు..**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : మణుగూరు: నవంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం:పోడు, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, ఎస్ టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, వలస ఆదివాసి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గురువారం మణుగూరు మండలంలో వలస ఆదివాసి గిరిజనలు భారీ ర్యాలీ నిర్వహించారు చంకలో పాలు తాగే చంటి బిడ్డలతో తల్లులు ర్యాలీలో పాల్గొన్నారు.డోలు కొమ్ములతో , గజ్జల ఆట,పాటలతో గిరిజన సాంప్రదాయాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ నిరసన తెలియజేసి స్తంభింపజేశారు అనంతరం తాసిల్దార్ అద్దంకి నరేష్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనుల ఓట్లతో గెలుస్తున్నారు తప్ప మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహించి రేషన్ , ఆధార్ కార్డులు ఓటు హక్కును సాధించిపెట్టిందన్నారు. దుర్భర జీవితం గడుపుతున్న వలస ఆదివాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు మణుగూరు మండలంలో రేగుల గండి, ఎన్నిక సర్వయ్య గుంపు, బుడుగుల ఇప్పల గుంపు, ఎస్టి కాలనీ, పెద్దపెల్లి గ్రామాలలో పోడు సాగు చేసుకుంటున్నా వలస ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. వరి పంటపై గడ్డి మందు స్ప్రే చేయడం వలన నోటికాడి కూడు లాక్కోవడం, జీవించే హక్కును ప్రభుత్వాలు లేకుండా చేయడమేనని అన్నారు. బుడుగుల గ్రామంలో ఫారెస్ట్ అధికారులు పత్తి పంటను పీకేసారని తెలిపారు. వలస ఆదివాసులు భారతీయ పౌరులు కాదా అని ప్రశ్నించారు. కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా చదువుకు దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో అంతర్గత రహదారులు విద్యుత్ సౌకర్యాలు లేక ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు వలస ఆదివాసి గ్రామాలలో అంగన్వాడి పాఠశాలలు కూడా లేవన్నారు. వారు జీవించే గ్రామాల నుండి సరైన రహదారులు లేక ఆపత్కాలంలో ఆసుపత్రికి చేరాలంటే నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ నిజమైన ఆదివాసులమని మాకు జీవించే హక్కు లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు మా ఓట్లతో గద్దెనెక్కుతున్నారు తప్ప మాకు ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు సాగు చేసుకుంటున్న భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆదివాసులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి ,బొల్లం రాజు ,సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, గిరిజన సంఘం నాయకులు పాయ నరసింహారావు, కొండ్రు గౌరీ, గుండి భీమయ్య, కుంజా రాజు, కారం భీమయ్య, గుంజ రాజా, బండారు సారిక, సంతోష్, నందయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ - వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం




హుజూర్ నగర్ నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబుహుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానము జరిగినది ముఖ్య అతిథులు హుజూర్నగర్ మండల ఎమ్మార్వో కవిత గారు దాతల సహకారంతో అన్నదానం జరిగినది 550 మందికి అన్న వితరణ కార్యక్రమం జరిగినది ఈ ప్రోగ్రాం విజయవంతంగా జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన వారు వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు) కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిప్పిరి శెట్టి ప్రవళిక హరీష్ కోశాధికారి కొండా లీల జూలకంటి అప్పారావు జూలకంటి ఉపేందర్ మమత రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు చేపూరి నరసింహారావు పెండ్యాల నాని గల్లా కొండలరావు దోర్నాల దయాకరు ఉప్పల్ రమేష్ చిలంచర్ల గీత ఆనంద్ అత్తులూరి నరసింహారావు గుడిపాటి ప్రవీణ్ కుమార్ రాజేశ్వరి దాసా నాగేశ్వరరావు కామిశెట్టి శేఖర్ మురళి వరగాని శ్రీనివాసరావు ఏలూరి రాంబాబు బోనాల నారాయణరావు గుండా శ్రీనివాసరావు గుండా రమేష్ స్వామి గోపి సోమిశెట్టి స్రవంతి చల్లా నిత్యశ్రీ భూపతి శృతి పావని శ్యామల తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఓపెన్ ఐసు సొసైటీద్వారా ఆర్థిక సాయం

హుజూర్ నగర్ నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ తీవ్ర అనారోగ్యంతో ప్రతి పదిలక్షల మందిలో ఒక వ్యక్తికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధఎల్ బి డి ఇన్ఫర్మేషన్ బోలో డి సస్ హో 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తు గత మూడు నెలలుగా మంచానికేహరిమితమై లేవలేని స్థితిలోహున్న పట్టణంలోని తిలక్ నగర్ కు చెందినహభైరం వెంకయ్య ను ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులుపరామర్శించిహ18,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున 10,000హరూపాయలు, పులిచింతల నరేష్ 5000 రూపాయలు,హసాయిబాబా ఎలక్ట్రికల్ షాప్ రామిశెట్టి శ్రీనివాస్ 3 వేల రూపాయలుహమొత్తం 18 వేల రూపాయలు వెంకయ్యకు ఈరోజు అందజేశాము సొసైటీ తరఫున సులువ శ్రీనుహహమాట్లాడుతూ వెంకయ్య ఆరోగ్యం తీవ్రంగా క్షీణించి నిలబడలేని స్థితిలో ఉన్నాడనిహఅనేక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా 20 సంవత్సరాలుగా పని చేస్తున్నాడని, వాళ్ళ పెద్ద కూతురుహఇంజనీరింగ్ రెండో సంవత్సరం,హచిన్న కూతురు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నారని ప్రస్తుతం ఎలాంటి జీవనోపాధి లేకపోవడం వలనహపిల్లల చదువు ఆగిపోయే పరిస్థితి, ఉందనిహఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ఆర్థిక సాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలోహహ సభ్యులు రామిశెట్టి శ్రీనివాససులువ చంద్రశేఖర్ హకోడిమెల లక్ష్మణపిల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఎర్నేని పుట్టినరోజు వేడుకలు

కోదాడ,నవంబర్20(నిజం చెపుతాం) కోదాడ మాజీ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు 75 వ పుట్టిన రోజు వేడుకలను కోదాడ పట్టణంలోని అయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అయన అభిమానులు వెంకటరత్నం బాబును శాలువాల తో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు.అనంతరం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలో పుష్పగుచ్చాలు అందించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నా పుట్టిన రోజుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ లు నలజాల శ్రీనివాసరావు,నంబూరి సూర్యం, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, వేమూరి విద్యాసాగర్, కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్,ఖాజా,కర్రి శివ సుబ్బారావు, నేమ్మాది దేవమణి ప్రకాష్,కారంగుల అంజన్ గౌడ్, పిల్లుట్ల శ్రీనివాస్,గంధం పాండు,మల్లెల బ్రహ్మయ్య, ఇర్ల సీతారాం రెడ్డి, మల్లెల బ్రహ్మయ్య,మందలపు శేషు, అల్తాఫ్ హుస్సేన్,రావెళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మైలారిశెట్టి భాస్కర్,సత్యనారాయణ గౌడ్, భాయ్ జాన్, మట్టపల్లి సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA

# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారికి వినతి పత్రం ఇచ్చిన జాతీయ బీసీ సంక్షేమ నాయకులు

హుజూర్నగర్ మండలం నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామములో సిపిఐ పార్టీ జాతర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం హాజరైనారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్ట పరంగా ఇవ్వాలని గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ చేస్తూ జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కొనసాగిస్తున్నామని తెలిపారు ఇట్టి ఉద్యమాన్ని శాసనమండలం లో ప్రస్తావించి బీసీలకు 42 శాతం చట్టపరమైన రిజర్వేషన్ సాధించే విధంగా ఉద్యమానికి తోడ్పాటు అందించవలసిందిగా వారు కోరినారు తదనంతరం వారికి వినతిపత్రం అందించినారు ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు



లక్కవరం అధ్యక్షులు ఓరుగంటి మధు బురుగడ్డ గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి గోపాలపురం గ్రామ యూత్ అధ్యక్షులు అశోక్ గౌడ్ చిలక రాజ్ అజయ్ కుమార్ హుజూర్నగర్ వార్డు ఇన్చార్జ్లు కర్ణ కృష్ణ శెట్టి శ్రీనివాస్ నిమ్మన కోటి శివ సంగిచెట్టి వెంకటేశ్వర్లు కొట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

గరిడేపల్లి నవంబర్ 20 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ నాయకత్వంలో జరుగుతున్న బస్సు ప్రచార జాత గరిడేపల్లి మండలానికి విచ్చేసినది. గురువారం రోజు ఈ జాతాకు కు సిపిఐ మండల నాయకత్వం భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాల నరసింహ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ సభకు హాజరయ్యారు జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నూరు సంవత్సరాలగా పేద ప్రజల పక్షాన అనేక పోరాటాల నిర్వహించి, త్యాగాలను చేసిందని,ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీదని వారు అన్నారు. డిసెంబర్ 26వ తారీఖున ఖమ్మంలో జరిగే ముగింపు ఉత్సవాలకు అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమద్ది



శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, సిపిఐ రాష్ట్ర సమితి సమితి సభ్యులు ఉస్తేలా నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, అమరాలకు పున్నయ్య అమరారపు పున్నయ్య, ముళ్ళ జానయ్య, పోటు బుజ్జిబాబు, చవ్వా వెంకన్న, త్రిపురం సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, ఈశ్వర చారి, గోవిందు, తిరగమల్ల కిరణ్, ప్రధాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు

హుజూర్నగర్ మండలం నవంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మీటింగు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ యూనియన్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ వర్కర్లు ప్రతిరోజు ఉదయం పూట ఆరు గంటలకే లేచి రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేసి డ్రైనేజీలు శుభ్రం చేస్తూ ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా పని చేస్తుంటే వారిపై ప్రభుత్వము చిన్న చూపు చూస్తూ వారితో వెట్టి చాకిరి చేస్తున్నారు వారికి నెల నెల




జీతాలు రాక చాలు చాలు జీతాలతో కుటుంబం సంతోషంగా నాలుగు మెతుకులు తినే పరిస్థితి లేకపోయింది ఎన్నో వేల నుంచి చాకిరీ చేస్తూ చావు దగ్గరకు వచ్చిన కూడా వారితో పనులు చేయించుకుంటున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక శాఖ పరంగా నెలకు కనీసం వేతనం 18000 ఇవ్వాలి కానీ నెలకు 8500 ఇస్తూ వారు శ్రామిక దోపిడికి గురవుతున్నారు కావున ప్రభుత్వం ఇకనైనా మేలుకొని వారికి జీవో జీరో వన్ జీరో పద్ధతులు వారికి వేదనలు చెల్లించాలని వారు కోరినారు అలా చేయని యెడల ఈనెల 25 26 తేదీలలో జరిగే సమావేశాలు జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వం దిగిరాకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుంది కావున ప్రభుత్వం మేలుకొని వారికి నెలకు 18000 ఇవ్వాల్సిందిగా ఇట్టి సమావేశంలో తీర్మానం చేసినారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మండల గ్రామ పంచాయతీ వర్కర్లు అందరు పాల్గొని విజయవంతం చేసినారు

# వాలీబాల్ క్రీడలో విజయకేతనం ఎగరేసిన విజయ విద్యా మందిర్ విద్యార్థులు

**- రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన హుజూర్ నగర్ వివిఎం విద్యార్థులు**

హుజూర్ నగర్ నవంబర్ 20నిజం చెపుతాం న్యూస్ భువనగిరి జిల్లా బొమ్మలరామారం బుధవారం లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని విశేష ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన హుజూర్ నగర్ విజయ విద్యా మందిర్ (వివిఎం) పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నరేష్,సంజయ్ లను వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి ని పాఠశాల కారస్పాండెంట్ సిస్టర్ గాలి సుందరి, ప్రధానోపాధ్యాయులు సిస్టర్



అనిత లు అభినందించారు క్రీడలలో మరింత ఉన్నత స్థితికి చేరాలని కోరుకుంటున్నామన్నారు

# అనుమాస్పద స్థితిలో మహిళా మృతి

గరిడేపల్లి నవంబర్ 20 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామంలో మహిళా మృతి చెందడం పలు అనుమానాలకు దారితీస్తుంది. గరిడేపల్లి ఎస్ ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గానుగబండ గ్రామానికి చెందిన షేక్ సైదా బీ (45) కు ఇద్దరు కుమార్తెలు, అందరికి వివాహాలు చేసి గ్రామంలోనే భర్త తో కలిసి కూలీ పని చేసుకుంటూ జీవిస్తుంది. తేదీ 19.11.25 రోజున రాత్రి 8 గంటల సమయంలో చక్క భజన కు వెళ్ళి, ఆ తరువాత ఎవరికి చెప్పకుండా ఇంటికి వెళ్ళిందని, అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో మృతురాలు తన గ్రామానికి చెందిన పోకల వెంకటేశ్వర్లు దొడ్డిలో అనుమాస్పదంగా మరణించి ఉండగా, పోకల ఆంజనేయులు పశువులకు గడ్డి వేయుటకు వెళ్లి మృతురాలి శవాన్ని చూసి బంధువులకు తెలుపగా మృతురాలి మరణం పై అదే గ్రామానికి చెందిన పాలెల్లి ఉసేన్ తండ్రి లక్ష్మయ్య పై అనుమానం కలదని భర్త షేక్ సైదా హుస్సేన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.



# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కాట్ల యాదయ్య గౌడ్...**

మాడ్గుల నవంబర్ 20 (నిజం చెపుతాం):నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నుండి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు అట్టడుగు వర్గాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.సొంత ఊరిలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పేద, అట్టడుగు వర్గాల ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసి పదేళ్ళు ఊరించి ఇండ్లు లేని నిరుపేదలను విస్మరించిందని ఆయన అన్నారు.గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల పేదలకు ఇస్తుందని, పేదోడి



కళ్ళలో ఆనందం చూస్తున్నామని,ఆ ఇంట్లో దీపం వెలుగాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందని ఆయన అన్నారుఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు లోపల ప్రభుత్వ నిబంధనల ప్రకారము స్వంత ప్లాటు ఉన్న వారు నిర్మాణాలు చేపట్టి సద్వినియోగం చేసుకోవాలని లబ్ది దారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ప్రవీణ్ బొమ్మెర

శేర్లింగంపల్లి శుక్రవారం నవంబర్ 20( నిజం చెపుతాం న్యూస్ ) దోమకొండ కు చెందిన ప్రవీణ్ బొమ్మెర నీ ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భట్టిని సత్యనారాయణ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కురుమ శంకర్ నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ బొమ్మెర మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ఫార్మసిస్ట్ సంక్షేమమే మా ధ్యేయం ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్టులు కీలకపాత్ర పోషిస్తారు ఫార్మసిస్ట్ హక్కుల కోసం వారి గౌరవం కోసం నేను నిరంతరం పోరాడుతాను అని పేర్కొన్నారు అలాగే రాష్ట్ర నాయకులు శ్రీ బట్టి నీ సత్యనారాయణ గౌడ్, శ్రీ కురుమ శంకర్, శ్రీ మెరుగు




రాధాకృష్ణ గౌడ్, డాక్టర్ అజిత్ కుమార్ గట్టు, శ్రీమతి రోజా శ్రీ మేదం, ఈ సందర్భంగా ప్రవీణ్ బొమ్మెర కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# లంగర్ హౌస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ పంపిణీ..




గండిపేట్, నవంబర్ 20 (నిజం చెపుతాం): యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో లాయిడ్స్ సౌజన్యంతో లంగర్ హౌస్ లో ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యాగ్స్, బుక్స్, కంపాస్ విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవ క్లస్టర్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి రామకృష్ణారెడ్డి, హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందిస్తే ఆ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పిలుపునిచ్చారు. అంతే కాకుండా చదువు కుంటే ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులు, కంటైనర్ల తొలగింపు..

**-స్పందించిన అధికారులు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు..**

శేరిలింగంపల్లి, నవంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసేసి దారిమూసివేశాడని,ఆ మూసి వేసిన రోడ్డును తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. సోమవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తొలగించాడు. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు.... ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను,





కంటైనర్ లను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

# మాలలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్తాం

సోమాజిగూడ, నవంబర్ 20(నిజం చెప్తాం): మాలలకు రిజర్వేషన్లు లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెబతామని మాల సంఘాల జేఏసి చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్ కలిసి మాట్లాడుతూ గత ఆర్నెళ్లుగా మాలలకు రిజర్వేషన్లు లేక విద్య, ఉద్యోగాలు, పదోన్నతుల్లో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఓ వైపు మాలలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ మరో వైపు అదే కేబినేట్లో డిప్యూటీ సీఎంగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రిగా ఉన్న వివేక్ వెంకటస్వామిలు మాలలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం మాలలు కాంగ్రెస్ను ఓడగొట్టాలంటే మరో వైపు మంత్రి వివేక్ కొన్ని మాల సంఘాలతో కాంగ్రెస్కు అనుకూలంగా ప్రచారం చేయించాడని విమర్శించారు. త్వరలోనే వివేక్ ఏర్పాటు చేసే మాలల రణభేరి సభను బహిష్కరిస్తున్నామన్నారు. తక్షణమే వర్గీకరణ చట్టంలో సవరణలు చేసి మాలలకు రిజర్వేషన్లు కల్పించాలని, లేని పక్షంలో మాల విద్యార్థి, ఉద్యోగి, యువకులను సమావేశ పర్చి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడగొడుతామని తెలిపారు. ఈ సమావేశంలో మాల సంఘాల జేఏసి చైర్మన్ మందాల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేర.బాలకిషన్, మంత్రి నర్సింహా, బైండ్ల అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో చండీ హోమం





గండిపేట్ నవంబర్ 20 (నిజం చెపుతాం): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమావాస్య సందర్భంగా చండీ హోమం జరిగింది. గురువారం ఉదయం ప్రారంభమై గణపతి ఆరాధన, నవగ్రహా ఆరాధన, సహిత మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణి చండీ దేవత ఆరాధన భక్తులచే సంకల్పం చేయించారు. వేద పండితులు సిద్దేశ్వర శర్మ, మహావీర్ శర్మ, సాత్విక్ శర్మ, వశీకరణ్ శర్మ గార్ల ఉచ్చరణతో ప్రాంగణమంతా భక్తిమయం అయింది. 13 అధ్యాయాలు మరియు 700 శ్లోకాలతో కూడిన వేద పండితుల మంత్రోచ్ఛారణ దివ్యంగా జరిగింది. భక్తులందరూ ఈ చండీ హోమం కార్యక్రమం లో పాల్గొని, తదనంతరం అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు అయ్యారు. చండీ హోమం లో ఐదు జంటలు విశ్వనాథం సురేందర్ నిర్మల, రాజేష్ కలశపురం శ్వేత, ఇమ్మడి అనూష కిరణ్ కుమార్, బండారు శంకర్ విజయలక్ష్మి, యాదళ్ళ శివరామకృష్ణ శివలక్ష్మి దంపతులు చండీ హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం లంగర్ హౌస్ ప్రెసిడెంట్ సెక్రటరీ మరియు మాజీ అధ్యక్షులు తదితర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## విష్ణు, లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం పుణ్యప్రదమని

### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, నవంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన లలిత పారాయణం మరియు సరస్వతి దేవి పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సరస్వతి దేవి కృపకు పాత్రులయ్యారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... సకల చరాచర సృష్టికి మూలం పరమాత్మ స్వరూపమేనని, అలాంటి పరమాత్మను మనసా వాచా కర్మనా త్రికరణ శుద్ధిగా పూజించాలన్నారు. అందులో భాగంగా మహావిష్ణువు, లలితాదేవి, పరమశివుడిని ఇలా వారి వారి అభీష్టాలకనుగునంగా పారాయణం చేస్తే మంచిదన్నారు. ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి వారంలో ఒక రోజైనా ఆలయానికి వెళ్లడం తమ ఇంట్లో భగవన్నామ స్మరణ, సహస్ర నామ స్తోత్రాలు పారాయణం చేయడం పుణ్యప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, గుల్మోహర్ పార్క్ సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర స్వామి, స్వప్న, వీణ, రాణి, వాణి, స్వరూప, వక్ష్యాయిని, మాధవి, సునీత, మంజు, మంజు వాణి, బాలమణి, జె లలిత, పి పద్మావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.





## హోండా కార్స్ ఇండియా నుండి కొత్త ఆవిష్కరణ..

### - హైదరాబాద్‌లో స్టైలిష్ మరియు బోల్డ్ ఎలివేట్ ఏడీవీ ఎడిషన్ విడుదల

సోమాజిగూడ, నవంబర్ 20 (నిజం చెప్తాం): హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ భారతదేశంలో అత్యంత నాణ్యమైన మరియు విలాసవంతమైన కార్లను తయారు చేయడంలో అగ్రగామిగా ముందంజలో ఉంది. ఈ సంస్థ ఇవాళ హైదరాబాద్ నగరంలో తమ అపారమైన ప్రజాదరణ పొందిన స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ) అయిన హోండా ఎలివేట్ యొక్క ఉత్పత్తుల శ్రేణిలో ఒక కొత్త, ముఖ్యమైన అత్యున్నత స్థాయి శ్రేణి మోడల్‌ను పరిచయం చేసింది. ఆ నూతన మోడల్ పేరే ఎలివేట్ ఏడీవీ ఎడిషన్. ఈ ఆవిష్కరణ వాహన ప్రియులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఏడీవీ ఎడిషన్‌ను ముఖ్యంగా చురుకైన మరియు డైనమిక్ జీవనశైలిని అనుసరించే యువ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. ఈ నూతన మోడల్, ఎలివేట్ కారుకు ఉన్న బలమైన రూపకల్పన, ఉత్తేజకరమైన ఐ-వీటెక్ ఇంజిన్ పనితీరు, మరియు అత్యాధునిక హోండా సెన్సింగ్ భద్రతా లక్షణాలు అన్నింటినీ ఒకేచోట చేర్చింది. అంతేకాక, వీటన్నిటితో పాటు, ఇది సాధారణం కంటే మరింత క్రీడాస్ఫూర్తిని మరియు ప్రత్యేకమైన రూపాన్ని కలిగి ఉంది. ఈ లక్షణాలన్నీ కారు యొక్క స్థానాన్ని పరిపూర్ణంగా ప్రతిబింబిస్తాయి: (ధైర్యంగా ముందుకు సాగడం)ఎలివేట్ ఏడీవీ ఎడిషన్ ప్రారంభోత్సవం సందర్భంగా హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ యొక్క మార్కెటింగ్ మరియు సేల్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్, కునాల్ బెహల్ మాట్లాడుతూ.. "హోండా ఎలివేట్ కారుకు దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల నుండి సానుకూలమైన మరియు గొప్ప స్పందన లభించింది. అపారంగా అభిమానించబడిన మా స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ) అయిన హోండా ఎలివేట్ యొక్క ఉత్పత్తుల శ్రేణిలో అత్యున్నత స్థాయి మోడల్‌గా ఎలివేట్ ఏడీవీని పరిచయం చేయడం ద్వారా, మేము మా వినియోగదారులకు వారి చురుకైన మరియు నిరంతరం మారుతున్న జీవనశైలికి సరిపోయేలా మరిన్ని ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మరింత బలంగా కనిపించే రూపాన్ని, విశాలమైన అంతర్భాగాన్ని మరియు అదనంగా చేర్చబడిన ప్రత్యేక అంశాలను కలిగి ఉన్న హోండా ఎలివేట్ ఏడీవీ, మా వినియోగదారుల ప్రత్యేకమైన ప్రయాణాలకు ఒక పరిపూర్ణమైన తోడుగా ఉంటుంది." అని వివరించారు.




## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కాట్ల యాదయ్య గౌడ్...

మాడ్గుల నవంబర్ 20 (నిజం చెపుతాం):నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నుండి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు అట్టడుగు వర్గాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.సొంత ఊరిలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పేద, అట్టడుగు వర్గాల ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసి పదేళ్ళు ఊరించి ఇండ్లు లేని నిరుపేదలను విస్మరించిందని ఆయన అన్నారు.గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల పేదలకు ఇస్తుందని, పేదోడి కళ్ళలో ఆనందం చూస్తున్నామని,ఆ ఇంట్లో దీపం వెలుగాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందని ఆయన అన్నారు.ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు లోపల ప్రభుత్వ నిబంధనల ప్రకారము స్వంత ప్లాటు ఉన్న వారు నిర్మాణాలు చేపట్టి సద్వినియోగం చేసుకోవాలని లబ్ది దారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పురుగుల మందు సేవించి యువకులు మృతి

ఇచ్చోడ నవంబర్ 20,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని ఆడేగామ (కే) గ్రామంలో శని కావేశంతో ఆ యువకుడు తీసుకున్న నిర్ణయంతో ఓ కుటుంబం పెద్దదిక్కునే కోల్పోయింది. ఇటీవల తన తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి తన కుమారుడు పెద్దదిక్కు అని తన తల్లి ఆ యువకుడు ఆ తల్లి రోదన అందరనీ పెట్టిస్తోంది. గత రెండు రోజుల క్రితం శేఖర అనే యువకుడు పురుగుల మందును తగగ కుటుంబ సభ్యులు హుటా హుటి హుటీగా అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకులు మంగళవారం రాత్రి మృతి చెందాడు. గత రెండు నెలల క్రితం తన తండ్రి అయిన నరసయ్య డొల్లన్న మృతి చెందాడు. తండ్రి మృతిచెందడంతో ఆ యువకుడు కుటుంబానికి పెద్దది ఎక్కువగా ఉంటాడని అనుకునే క్రమంలో ఆ యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్దదొక్కునే కోల్పోయింది. శేఖర్ అందరితో కలిసి మెలిసి ఉండడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



## మత సామరస్యానికీ ప్రతీకగా నిలిచిన షేక్ అలీ


### - అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు
### - అయ్యప్ప స్వాములపై తన భక్తిని చాటుకున్న అలీ
### -గత ఆరు సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు బిక్ష

నేరడిగొండ/బోథ్ 20(నిజం న్యూస్, ప్రతినిధి): మతసామరస్యానికి మన దేశంలో కొదవలేదు. ప్రపంచంలోనే మన దేశం సమైక్యతకు ప్రాతిక ప్రతిరూపంగా నిలుస్తుంది. అన్ని పండుగలను కుల మతాలకతీతంగా సామరస్య పూర్వకంగా కలిసిమెలిసి జరుపుకుంటారు. ఈ క్రమంలోనే బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన దూదేకుల కులస్తుడు షేక్ అలీ గురువారం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఎంత పవిత్రంగా కఠోర ఉపవాసాలతో జరుపుకుంటాము అలాగే అయ్యప్ప స్వాములు నెల రోజులపాటు కఠిన నియమాలతో అంతే గొప్పగా స్వామి పై తన భక్తిని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఎటువంటి భేదభావ్యం లేకుండా అన్ని పండుగలను కుల మతాలకతీతంగా ఐక్యమత్యంతో కలిసి జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఆ స్వామి ఆశీస్సులతో సమాజం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి బద్దం రమణారెడ్డి, అరుణ్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, సంతోష్, రమేష్, భోజన్న, స్నేహిత్ రెడ్డి పురుషోత్తం, నాగార్జున, తదితరులు పాల్గొన్నరు.



## స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు





నవంబర్ 20, (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల సమాయత్తాలపై గురువారం ఆమె హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి శాఖ పెద్దపీట వేశాలన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, రిజర్వేషన్ల కేటాయింపు, శాంతిభద్రతల బందోబస్తు వంటి అంశాలపై అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలనలు చేయాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు పని చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితాను వెంటనే పంపించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు యథావిధిగా కొనసాగుతున్నాయని, అధికారులు ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ ఎటువంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్, పోలీసు, రెవెన్యూ శాఖలకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు





నవంబర్ 20 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "జల సంచయ్ %-% జన భాగీదారి" అవార్డును స్వీకరించి గురువారం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కార్యాలయం ప్రధాన గేటు వద్ద అధికారులు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. పలువురు అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని తెలిపారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేసి, జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టీటీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన

ఇచ్చోడ నవంబర్ 10,(నిజం చెపుతాం): మండల కేంద్రంలో టిటి డబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు గురువారం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనీ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్నారు.అలాగే సిపిఆర్ ను విద్యార్థులతో చేసి చూపిచారు . అదేవిధంగా గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారని ఆయన అన్నారు.ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎం జన్మన్ డాక్టర్ చరిత్ బ్రహ్మానందరెడ్డి,సిహెచ్ ఓరాజు భాయీ, పిహెచ్ఎన్ రాథోడ్ కైలాస్, సుభాష్ హెల్త్ అసిస్టెంట్ ,సుధారాణి పద్మ ఏఎన్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ రాజర్షిషా ను మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



ఇచ్చోడ నవంబర్ 20,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా ఆదిలాబాద్ జిల్లా సౌత్ జోన్‌లో మొదటి స్థానం సాధించింది సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల ఆయన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధికారి సంతకం కోసం మండల వాసులకు నానాతిప్పలు



నేరడిగొండ నవంబర్ 20(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్,కుల ధ్రువీకరణ పత్రం, కోసం ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తు పత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకం కావాల్సి ఉండగా, నేరడిగొండ మండలంలో గల గెజిటెడ్ అధికారులు సంతకం చేయడానికి నిరాకరిస్తున్నరని సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గెజిటెడ్ అధికారులు తమ దగ్గరికి ప్రభుత్వ పరమైన పత్రాలపై సంతకానికి వచ్చిన వారి యొక్క పత్రాలు, వివరాలు సరిగ్గా ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని, సరిగ్గా ఉంటే సంతకం చేయాల్సి ఉంటుందని, కానీ మేము ఈ మండలానికి సంబంధించిన వారిమి కాదు, మా పరిధిలోకి రాదు, రేపటి రోజున ఏమైనా తప్పులు జరిగితే మాకు ఇబ్బంది అవుతుంది.అని చెప్పి తప్పించుకుంటున్నారు. ఇలా గెజిటెడ్ అధికారులు చేతులు ఎత్తేస్తుంటే సామాన్య ప్రజలు విస్తుపోతున్నారు. వారి సంతకం కోసం మండలంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగిన కూడా అందరి సమాధానం ఒక్కటే ఉండడంతో నానా అవస్థలు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక మధ్యవర్తులను ఆశ్రయించి, వారికి లంచం ఇచ్చి గెజిటెడ్ అధికారుల సంతకం, తమ పత్రాలు దరఖాస్తు చేయడానికి ఒప్పందం కుదుర్చుకునే పరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా మండలంలో గల గెజిటెడ్ అధికారులను మేము రెండు చేతులెత్తి వేడుకుంటున్నాం కాస్త మానవతా దృక్పథంతో ఆలోచించండి. మీరు మా మండలానికి చెందిన వారు కాకున్నా, మా మండలంలో పనిచేస్తున్నారు. కాబట్టి ఇట్టి విషయంలో జర ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, సామాన్య ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాక్రే లక్ష్మణ్, ఉడుగుల అభిలాష్, దావుల దినేష్ తదితరులు ఉన్నారు.

# టీటీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన



ఇచ్చోడ నవంబర్ 10,(నిజం చెపుతాం): మండల కేంద్రంలో టిటి డబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు గురువారం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనీ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్నారు.అలాగే సిపిఆర్ ను విద్యార్థులతో చేసి చూపిచారు . అదేవిధంగా గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారని ఆయన అన్నారు.ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎం జన్మన్ డాక్టర్ చరిత్ బ్రహ్మానందరెడ్డి,సిహెచ్ ఓరాజు భాయీ, పిహెచ్ఎన్ రాథోడ్ కైలాస్, సుభాష్ హెల్త్ అసిస్టెంట్ ,సుధారాణి పద్మ ఏఎన్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవ పోటీలలో ఆర్జీయుకేటి బాసర విద్యార్థి విజయకేతనం




నవంబర్ 20 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో నవంబర్ 18న జిల్లా స్థాయి యువజన సేవలు, క్రీడల విభాగం తరపున ఉపన్యాస పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో ట్రిపుల్ఐటీ బాసర ఈ3 సీఎస్.ఈ.కి చెందిన సాయికిరణ్ ఉపన్యాస పోటీలలో పాల్గొని మొదటి స్థానం సాధించాడు. "ఆధునిక భారతదేశ నిర్మాణంలో యువత పాత్ర" అనే ఇతివృత్తంతో ఈ పోటీ జరిగింది. ఇచ్చిన 5 నిమిషాల కాలపరిమితిలో, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో యువత పాత్రను గురించి సాయికిరణ్ నొక్కి చెప్పాడు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని రూపొందించడానికి ప్రజాస్వామ్య ప్రక్రియలలో యువతను భాగస్వాములను చేయడానికి కావలసిన కార్యాలను సమాయత్తపరచాలని, ఆ దిశగా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే పటిష్ట వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఆర్జియుకేటి వి.సి. ప్రొ. ఏ. గోవర్ధన్ సాయికిరణ్ ను అభినందించారు, ఆయన మాట్లాడుతూ, భారత దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలిపే బాధ్యత యువతదే అని అన్నారు. భారత దేశ చరిత్ర చాలా గొప్పదని, మన సంస్కృతి, నాగరికత అంతరించిపోకుండా భారత జీవన విధానాన్ని, దేశంలో సంస్కృతి నాగరికతను నిలబెట్టాలని, యువత చెడుదారి పట్టకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

**- ఆపదలో ఉన్న మిత్రుడికి ఆసరాగా నిలిచిన స్నేహితులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : మణుగూరు నవంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్నేహం అంటే కష్టాల్లో తోడుగా ఉండటమే అని నిరూపించారు తోటి స్నేహితులు. ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తమ ప్రియ మిత్రుడికి శరం నరేష్ కి అండగా నిలబడి, అందరూ కలిసి పెద్ద మొత్తంలో 9500/- రూ. లు ఆర్థిక సహాయాన్ని స్నేహితులందరూ కలిసి%రి% ఇంటికి వెళ్లి, ఈ ఆర్థిక సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. "ప్రమాదం గురించి తెలియగానే మేము చలించిపోయాము. మా స్నేహితుడు త్వరగా కోలుకోవడానికి మా వంతుగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాము. ఈ చిన్న సహాయం అతనికి మరింత ధైర్యాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాము. అందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము." అని తెలిపారు. స్నేహితులు చూపించిన ఈ దాతృత్వం, మానవత్వానికి, నిజమైన స్నేహానికి గొప్ప ఉదాహరణగా నిలిచింది. వారి ఈ చర్య, ఇతరులకు కూడా ఆదర్శప్రాయంగా ఉంటుందని స్థానికులు కొనియాడారు.

# ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ధాంపూర్ గ్రామస్తులు

**- డంపింగ్ యార్డ్ సమస్య గురించి ఈ రోజే జిల్లా కలెక్టర్ తో మాట్లాడతా - ఆడే గజేందర్**



నేరడిగొండ నవంబర్ 20(నిజం న్యూస్, ప్రతినిధి ):నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని గుడిహత్నూర్ మండలంలోని ధాంపూర్ గ్రామస్తులు, మహిళలు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రంగా ఉందని దాని వల్ల ఉరుకు వెళ్ళి దారిలో చాలా ఇబ్బందిగా ఉందని సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ రోజే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మీ సమస్య పరిష్కరించే విధంగా చూస్తా అని తెలిపిన ఆడే గజేందర్.ఈ కార్యక్రమంలో కలిసిన వారిలో రాథోడ్ రమేష్, గుండయ్య, సుమన్ మరియు మహిళలు తదితరులు ఉన్నారు.

# 100 ఉద్యోగాలకు జాబ్ మేళా

**- సద్వినియోగపరచుకోండి ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం నవంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు మారుతి ఆగ్రోటెక్ అండ్ ఎగ్జిక్యూటివ్స్ వారి సంస్థ నందు పనిచేయుటకు, మొత్తం 100 ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖ ఆద్వర్యంలో నవంబర్ 21 అనగ శుక్రవారం నాడు జాబ్ మేళ, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాల్వంచ, నందు నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 22 నుండి 38 సంవత్సరములగల నిరుద్యోగ 10త్ /ఇంటర్ /ఏనీ డిగ్రీ కలిగిన యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి కొండపల్లి శ్రీరామ్తెలియచేయుచున్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివిన వారికి ఏదైనా డిగ్రీ చదివిన వారికి 20 వేల జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించ పడతాయి కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరు. సంప్రదించవలసిన నెంబర్ శ్రీనివాస రావు , హెచ్ ఆర్ : 9640663929.నెంబర్లు సంప్రదించాలని జిల్లా ఉపాధిఅధికారి కొండపల్లి శ్రీరామ్ ✓భద్రాద్రికొత్తగూడెం వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# వివాహిత మహిళపై అత్యాచారయత్నం

**- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధిత మహిళ.**



బోనకల్ నవంబర్ 20 నిజంచెపుతాం : ఇంట్లో నిద్రిస్తున్న వివాహితపై యువకుడు అత్యాచారయత్నం చేసిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 10:30 సమయంలో బాధిత మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన అలవాల గోపి అనే యువకుడు ప్రహరీ గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న మహిళ పై అత్యాచారం చేయటానికి ప్రయత్నం చేయగా, మహిళ కేకలు వేయటంతో పక్క గదిలో నిద్రిస్తున్న మహిళ భర్త లేచి వచ్చి, సదరు యువకుడ్ని అడ్డగించి, యువకుడి చేతులను తాళ్లతో కట్టి 100 కు ఫోన్ చేయటం జరిగిందని తెలిపారు.ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.

# శ్రీ చైతన్య అరుణోదయ విద్యాలయంలో ఎవర్నెస్ ప్రోగ్రాం





**- బాల్య వివాహాల నిర్మూలన%ొ% మనందరి బాధ్యత**

**- యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : మణుగూరు నవంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హై స్కూల్ కే జనార్ధన్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి అరుణోదయ హై స్కూల్ కరస్పాండెంట్ అరవింద్ కుమార్ ఇన్చార్జి విద్యాసాగర్ సుజిత్ రామన్ శాంతి ఉమా డి మౌనిక పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి మాట్లాడుతూ,బాల్యవివాహాలు లేని తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందంజలో నిలవాలి," అనిపిలుపునిచ్చారు.ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్యవివాహాలు పెద్ద అడ్డంకి అవుతున్నాయని పేర్కొన్నారు.బాల్యవివాహాలు నిర్వహించే వారు, నిర్వహించేవారిని ప్రోత్సహించే వారు కూడా చట్టపరంగా శిక్షార్హులని హెచ్చరించారు.పిల్లల భద్రతకు సంబంధించిన ఏ సమస్య గానీ అత్యవసర పరిస్థితి గానీ గమనించిన వెంటనే 24 గంటలు పనిచేసే చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు ఈ ప్రచారోద్యమంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు.మహిళలు ముందుకు వస్తే సమాజంలో ఏ మార్పైనా సాధ్యం అని నాగుల జ్యోతి అన్నారు.బాల్యవివాహాల నిర్మూలనపై జరిగిన ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్, అరుణోదయ విద్యాలయం ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ





**- ఎమ్మెల్యే పట్లొల్ల సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 20 నిజం చెపుతాం నారాయణఖేడ్ పట్టణంలోని జుక్కల్ శివారులోనీ కన్వెన్షన్ హాల్ వేదికగా గురువారం రోజు నారాయణఖేడ్,కంగ్టి,నిజాంపేట్, నగల్ గిద్ద,మనూర్, సిర్గాపూర్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు మొత్తం105మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 56 చెక్కుల మొత్తం 1604000 రూపాయలు లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన నాటినుండి నేటి వరకు పేద ప్రజలకు ఆనేక సంక్షేమలను అందించింది కానీ టిఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుంది అని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తుంది కానీ ప్రజలకు అంతా తెలుసు ఏ పార్టీ ఏం చేస్తుంది అని గత కొద్ది రోజుల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడంతో టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమైందని మరోసారి రుజువయింది ఎమ్మెల్యేమా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. తొందరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరలో ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించ వలసిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అండర్ 14 క్రికెట్ టీంకు సెలెక్ట్ అయినపేట విద్యార్థులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ నవంబర్ 20 ( నిజం చెపుతాం) ఈ నెల 15 న మక్తల్ పట్టణంలో ని మినీ స్టేడియంలో నిర్వహించిన నారాయణపేట జిల్లా అండర్ 14 క్రికెట్ టీం సెలెక్షన్ లో నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన సాయి హర్షిత్,కార్తిక్ రాజ్ మంద్రే ,చరణ్, అతిక్ లు సెలెక్ట్ అయినట్టు పిడి రమణ తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన క్రీడాకారులకు గత కొన్ని రోజులుగా ప్రత్యేక శిక్షణ ను అందిస్తున్న కోచ్ అజయ్ కుమార్ సాతుపాటి ని అభినందించారు. ఈ సందర్భంగా పిడి రమణ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుండి 20 మంది అండర్ 14 టీం కు సెలెక్ట్ అయితే పేట పట్టణానికి చెందిన నలుగురు ఉండటం జరిగింది అని వారికి



ప్రత్యేక శిక్షణ అందించిన కోచ్ అజయ్ శిక్షణలో క్రీడాకారులు రాటు తెలరని వారు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల కుటుంబ సభ్యులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెపుతాంవిద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.రామంత పూర్ లో గల ఎస్ వి హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అనంతరం స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు స్కూల్ యాజమాన్యం వెంకటేశ్వర్లు, విజయ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు






**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**- కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**
**- డిసెంబర్ 11 12 బ్రహ్మోత్సవాలు పత్రిక ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెబుతాంఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభూ శ్రీ కాలభైరవ ఆలయం లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజల లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరము డిసెంబర్ మాసం 11 12 తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాల కార్యక్రమల పత్రికను ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం లో అధిక సంఖ్యలో భక్తులు అమావాస్య పూజలలో పాల్గొని స్వామివారికి పంచామృత అభిషేకం, మహా హారతి, హెూమము, అన్నదానం ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర,నారికేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం పొందారు కాలభైరవ స్వామి ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు కన్నయ్య పంతులు భక్తులకి ఆశీర్వాదంతో పాటు స్వామివారి దీవెనలను అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ షామీర్పేట్ వినోద్ రెడ్డి బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అమావాస్య ప్రత్యేక పూజలు పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెపుతాం అమావాస్య సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల బాల ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి.





నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 ( నిజం చెపుతాం)వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వాలని నారాయణ పేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు -2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలి వాళ్లు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదో చేస్తారని ఆశించరని, తమ కొడుకులు గొప్పగా ఉండాలని, కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు. కానీ ఈ మధ్య పత్రికలలో డబ్బు కోసం తల్లి ని చంపిన తనయుడు, ఆస్తి కోసం తండ్రిని కడతేర్చిన తనయుడు అనే వార్తలు వస్తుండటం చూసి ఎంతో బాధ కలుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తల్లి తండ్రి, కొడుకు,కోడలు, మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు. పిల్లలకు ఇచ్చిన ఆస్తిని కూడా వయో వృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆ యాక్ట్ కల్పిస్తుందని తెలిపారు.అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపిఓ కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.


# మల్లాపూర్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెపుతాం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మీర్పేట్ వారి ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్, సీయోన్ కాన్సర్ క్లినిక్, ఎమ్ ఎస్ రెడ్డి లయన్ కంటి ఆసుపత్రి సహకారంతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలోని మోడరన్ హై స్కూల్లో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఇట్టి మెగా హెల్త్ క్యాంప్ లో ఉచిత మందులతో సాధారణ ఆరోగ్య పరీక్షలుదంత పరీక్షలు కార్డియాలజీ,ఈ ఎన్ టీ ల్యాబ్ పరీక్షలుకంటి పరీక్షలు అన్ని పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోడెర్న్ స్కూల్ యమాన్యం సచిదేవి ముత్యంరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్పేట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి సభ్యులు రామచందర్ రమేష్ సత్యరెడ్డి అంజిరెడ్డి స్థానికులు కోతి యాదగిరి గౌడ్, పద్మరెడ్డి, అంజయ్య, రవీందర్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కాలభైరవ దేవాలయంలో రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 నిజం చెబుతాం ఉప్పల్ హెచ్ ఎం డి ఏ లేఔట్ బాగాయత్ లోని లో కాలభైరవ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాల పత్రికను ఆవిష్కరించిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు కాలభైరవ స్వామి ఆలయ పూజారి కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ఈగ సంతోష్ స్వప్న ముదిరాజ్ షామీర్పేట వినోద్ రెడ్డి బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ రాజు అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, కన్నమైన నరేష్ బజారు నవీన్ గౌడ్,బొడిగే మల్లేష్ కురుమ, అన్వార్ పాషా,మోహన్ నాయక్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 ( నిజం చెపుతాం)నారాయణపేట మండల పరిధిలోని గడ్డమీది అప్పంపల్లి దగ్గర గల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానకార్యక్రమంనిర్వహించారు ఈసందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్



బట్టడ్ మాట్లాడుతు పేదల సంక్షేమమే లయన్స్ క్లబ్ ధేయమని సమాజ సేవాయే పరమార్థమని అన్నదానం వలన ఇతరుల ఆకలిని తీర్చడం పుణ్య సార్థకమని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్, రవికుమార్ గౌడ్, సదానంద్ చారి, బబిత బట్టడ్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్,పాలకవర్గం ల అవినీతికి పాల్పడ్డట్టు ఎక్కడన్నా ఉందా...?

**-సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**





బయ్యారం:నవంబర్.20.(నిజం చెపుతాం)బయ్యారం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ జిల్లా లలో కొన్ని అనివార్య కారణాల వల్ల సోసైటీ లలో స్పెషల్ ఆఫీసర్ ల ను నియమించడం జరిగిందనీ, 108 మంది సొసైటీ డైరెక్టర్లు హైకోర్టుని ఆశ్రయించారు.ప్రభుత్వం చెప్పే కారణాలు సొసైటీ డైరెక్టర్లకు వర్తించవని, పాలకవర్గాలని రద్దు చెయ్యడం కరెక్ట్ కాదని సొసైటీ చైర్మన్ లు డైరెక్టర్ లు కోర్టును ఆశ్రయించారు.కోర్టు వెంటనే స్పందించి మాకు స్టే ఇవ్వడం జరిగిందని చైర్మన్ మూల మధూకర్ రెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,పాలక వర్గం బాధ్యతలు చేపట్టారు.రద్దు పరిచిన సొసైటీ సంఘాలన్నింటినీ మళ్ళీ రెన్యూవల్ చేయాలని కోర్టు ఆదేశించిందనీ కోర్టు ఆదేశం ప్రకారం బుధవారం నాడు తిరిగి బయ్యారం సొసైటీ పాలకవర్గాన్ని విధుల్లోకి తీసుకోవాలని డిసిఓ ఆర్డర్ ఇచ్చారని తెలిపారు.మా పాలకవర్గాన్ని రెన్యువల్ చేయకుండా ఉండడానికి కారణాలు తొమ్మిది ఉన్నాయని,ఈ తొమ్మిది కారణాలలో చైర్మన్ కానీ సొసైటీ డైరెక్టర్లు గాని వ్యక్తిగతంగా చేసిన తప్పిదాలు ఏమీ లేవు.మా డైరెక్టర్ జూలకంటి సీతారామరెడ్డి వ్యవసాయ అవసరాల నిమిత్తం క్రాప్ లోన్ తీసుకొని ఆ డబ్బులు మిస్ యూస్ చేసినట్టు ఆరోపణ.అంతే కానీ మిగతా వాటిలో సొసైటీలో ఎక్కడ కూడా అవినీతి జరిగినట్టు,నిధులు గోల్ మాల్ జరిగినట్టు ఏ నివేదికలో లేదు.రైతు సంక్షేమ కార్యక్రమాలు రైతులందరికి ఉపయోగపడే విధంగా స్వచ్ఛందంగా ముందు పోతుంటే, రైతులలో చైర్మన్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిది ఆరోపణలు చేపిస్తున్నారు.అయినా కానీ ఏ ఒక్క ఆరోపణ నిరూపితం కాలేదు.రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటనలో మొత్తం అవినీతి జరిగిందని అందుకే సొసైటీని రద్దు చేశారని వ్యాఖ్యలు చేశారు.అసలు పాలకవర్గం రద్దయిందా లేదా సొసైటీ రద్దు అయిందాఅని, ఆందోళన కు గురిచేసే ప్రకటనలు చేశారు.కొంతమంది సోషల్ మీడియా వేరికగా కొన్ని పేపర్లు సోసైటీ రద్దు అయిందని అసలు సొసైటీ రద్దు కాదు పాలకవర్గాన్ని మాత్రమే నిలిపివేశారని, రైతులను భయాందోళనలకు గురి చేశారు.సొసైటీ పాలక వర్గాన్ని రద్దు చెయ్యడానికి తొమ్మిది కారణాలున్నాయి.గడువు అయిపోయిన రుణాలు రికవరీ చెయ్యకపోవడం,సుమారు మూడు కోట్ల 89 లక్షల 32 వేలు సొసైటీ రికవరీ చెయ్యడంలో విఫలం కావడం 1440 మంది రైతుల తీసుకున్న రుణాలు వసూలు చేయలేదని ప్రధాన ఆరోపణ.బ్యాంకు లెక్కల్లో అసమానతలు ఉన్నాయని గుర్తించడం.బ్యాంకు కి సొసైటీ కి మధ్య బ్యాలెన్స్ లో తేడాలు ఎందుకు వస్తున్నాయో బ్యాంకు మేనేజర్ ని కలిసి అడిగాము.ఈ లెక్కల్లో తేడాలు మా పాలకవర్గంలో వచ్చాక వచ్చిందా లేక పాత పాలక వర్గం ఉన్నప్పుడు మొదలు అయ్యిందా అనేది సమాధానం బ్యాంకు అధికారులు ఇవ్వలేదు.బ్యాంకు రుణాలు కట్టని వారి జాబితా సిద్ధం చేయకపోవడం,రుణాలు రికవరీ చేయకపోవడం వంటివి.సొసైటీ పరిధిలో మేము పబ్లిసిటీ చేయడంలో రికవరీ చేయడంలో వైఫల్యం చెందడం అనేది ప్రతి సంవత్సరం కూడా రైతులకి నోటీసు ఇచ్చాం.ఆటోల ద్వారా పబ్లిసిటీ చేశాం.కానీ దాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోలేదు. లావాదేవీలన్నీ రైతులకు వివరించడం జరిగింది.మహాజన సభ ముందు రుణాలు చెల్లించని వారి లిస్టు పెట్టలేదని, రుణాల రికవరీ లో కూడా పాలకవర్గాన్నే తప్పు పట్టారు.కమిటీ సభ్యుల్లో నలుగురు డిఫాల్టర్లు ఉన్నట్టు తెలిపిన గాని డిసిఓ చర్యలు తీసుకోలేదు.రుణమాఫీ రావడం వల్ల ముగ్గురు పాలక వర్గ సభ్యులు లోన్స్ నుంచి రికవరీ అయ్యారు.ఇంకొకరు మిగిలిపోయారు సీతారామరెడ్డి 2 లక్షల 56 వేలు కట్టాలి.నాపై కూడా 70 వేల రూపాయల ఆరోపణ వచ్చింది.ఆ సొమ్ము వెంటనే చెల్లించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజ్జా వెంకటేశ్వర్లు, తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి,నర్సయ్య,కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం,రాసమల్ల నాగేశ్వరరావు,తమ్మిశెట్టి వెంకటపతి, గట్ల గణేష్,రమేష్,సుధాకర్,పగడాల శ్రీను,తొట్టి కృష్ణ, తాడేబోయిన ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి శీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

బయ్యారం :నవంబర్.20.(నిజం చెపుతాం)2025 నవంబర్ 30న కొత్తగూడెంలో జరుగు ప్రగతి శీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు గురువారం బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శారు కవిత మాట్లాడుతూ మానవ చరిత్ర నిర్మాణంలో స్త్రీ పాత్ర అమోగమైనదనీ,స్త్రీ లేని చరిత్ర జగతిలో లేదని అన్నారు.ప్రపంచంలో జరిగిన ఆనేక పోరాటాలలో స్త్రీలు పురుషులతో సమానంగా పాల్గొన్న చరిత్ర ఉందన్నారు.పగతి శీల మహిళా సంఘం దేశంలో,రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు,అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉ



ందన్నారు.గత ఐదు దశాబ్దాలుగా స్త్రీల సమస్యల మీదనే కాకుండా సమాజ మార్పు కోసం జరిగే పోరాటాలలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు.ప్రజా ఉద్యమ నిర్మాణ క్రమంలో కసాయి పోలీసుల భూటకపు కాల్పుల్లో స్నేహ లత,పంచాది నిర్మల,అంకమ్మ,సరస్వతి,శాంతక్క,లలితక్క,చింతాలక్ష్మి,సు సేనా,సుజాత,లక్ష్మక్క,రంగవల్లి లాంటి ఎందరో వీర వనితలు అమరత్వం పొందిన చరిత్ర ఉందన్నారు.గత పోరాటాలను సమీక్షంచుకొని,భవిష్యత్ పోరాట రూపాలను ఎంచుకోవడం కోసం,నిర్మాణాన్ని పటిష్ట పర్చుకొడానికి రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ నవంబర్ 30న కొత్తగూడెం పట్టణంలో జరుగుతుంది.ఈ జనరల్ కౌన్సిల్ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు కుంజ వసంత.చంద అరుణ.గోనె భాగ్యలక్ష్మి.తాటిపాముల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యం కులదురహంకారం వల్లే ఎర్ర రాజశేఖర్ హత్య



**- కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే**
**- మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగ ఇవ్వాలి**
**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్**

మహబూబాబాద్,20,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మొయినాబాద్ షాద్నగర్ పోలీసుల నిర్లక్ష్యం కులో ఉన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యున్నత అమానవియ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందని తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి అన్నారు గురువారం మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ సెంటర్లో కుల దురహంకార హత్యను ఖండిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవ దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసుల దృష్టిలో ఉన్నప్పటికీ బాధ్యుడికి కుటుంబాన్ని మోయినాబాద్ షాద్నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం పెళ్ళికి నిరాకరించడం జరిగిందన్నారు వెంకటేష్ అమ్మాయి తండ్రి మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ను బయటకు తీసుకెళ్లేటప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడు అని పేర్కొన్నారు తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యున్నత దారుణం అన్నారు రాష్ట్రంలో కుల దురంకార హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో అసిమాబాద్ శ్రావణి అత్య కూడా జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ 142 కుల దూరంగా జరిగాయని అన్నారు ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ ముఖ్యమంత్రి గానీ ఈ వ్యవహారం పై స్పందించకపోవడం దారుణం అన్నారు ఇకనైనా దీనిపై శాసనసభలు చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించబోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు అదేవిధంగా వారి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యావసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర మతంత్ర రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు హిందూ ధర్మం పేరుతో ప్రతిరోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రం అంటే బండి సంజయ్ ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ను ముస్లింలు క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించాడని చెప్పారు 142 కుల దురంకార అత్యల్లో బిజెపి కేవలం ఒకచోట మాత్రమే స్పందించిందన్నారు అక్కడ కూడా తమ రాజకీయ లబ్ధి కోసం మతం విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని మిగతా 141 కుల దురంకార హత్యల్లో నిందితుల తరపున బిజెపి నిలబడిందన్నారు ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేయాలని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చీపిరి యాకయ్య మందుల మహేందర్ ధైర్య సురేంద్రనాథ్ అల్వాల ఆనంద్ బేతమల్ల వెంకటాద్రి చేపూరి గణేష్ పులిపాక నాగరాజు మచ్చ వెంక ఏర్పుగొండ నరసింహారావు వెంకన్న యాకన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు బయ్యారం జడ్పీఎచ్ఎస్ విద్యార్థుల ఎంపిక.



బయ్యారం:నవంబర్.20. (నిజం చెపుతాం)రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు బయ్యారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకం సాయికుమార్,బొల్లం చరణ్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దేవేంద్రాచారి తెలిపారు.ఈ నెల 21,22,23 తేదీల్లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ (టైం స్కూల్)నల్గొండ లో నిర్వహించే నెట్ బాల్ పోటీలకు మహబూబాబాద్ జిల్లా టీం తరపున విద్యార్థులు పాల్గొంటారని వారు తెలిపారు.నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటిల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయిలో కూడా సెలెక్ట్ కావాలని పి.డి కె.సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రివ్యూ





మహబూబాబాద్, 20,నవంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు జరిగిన నేర పరిణామాలపై రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి,శాంతి భద్రతా చర్యలు,మహిళలు %డ% శిశువుల భద్రత,సైబర్ నేరాల అదుపు కోసం చేపడుతున్న చర్యలు పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు మహబూబాబాద్ జిల్లా తరపున జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశంలో పాల్గొని,జిల్లా నేర ధోరణులు,పెండింగ్ కేసుల స్థితి,ముఖ్య విచారణల పురోగతి,నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీ కి సమర్పించారు డీజీపీ సమావేశంలో మాట్లాడుతూ అన్ని జిల్లాల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు స్పీడీ జస్టిస్ అందించేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు నేర నియంత్రణలో రాజీ లేనితనంతో పనిచేస్తూ, జిల్లాలో ఎలాంటి నేరాలకు అవకాశం ఇవ్వకుండా క్రమశిక్షణాత్మక చర్యలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు ఈ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటువెర్టికల్ డీఎస్పీ మోహన్,డీసీఅర్బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్.**



మహబూబాబాద్,నవంబర్.20, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)గురువారం మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హోం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయూష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని సిజేరియన్ చేయాల్సిన పరిస్థితులు వున్నప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని నిబంధనలను ఉల్లగించి ఎవరైనా చేసినట్లైతే వారి రిజిస్ట్రేషన్ కాన్సెల్ చేసేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని, స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, ఎంటిపి చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ఆసుపత్రులు మాత్రమే అబార్షన్ లు చేయాలని, నమోదు చేయని ఆసుపత్రుల లో గర్భవిచ్చితి చేసినట్లైతే ఎంటిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేరుకొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈకార్యక్రమం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశి జ్యోస్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, నోడల్ అధికారి డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు హెచ్ ఈ ఓ లోక్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరాకు పటిష్ట చర్యలు

**వినియోగదారుల విజయమే సింగరేణి విజయం**

**బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు సభలో సీఎండీ ఎన్.బలరామ్**





రామగుండం నవంబర్ 20,( నిజం న్యూస్)సింగరేణి భవన్, నవంబరు19,2025సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో.. తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని,బొగ్గు రక్షణతోపాటు,నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.బుధవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో..ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణి తో పాటు, ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని,ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గతంలో తాము నిర్వహించిన సమావేశాల్లో వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని,ముఖ్యంగా నాణ్యత పెంపుదలతోపాటు,బొగ్గు ధరలు,పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ...సింగరేణి విజయం వినియోగదారుల విజయం అని పేర్కొన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణివ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ,కె వెంకటేశ్వర్లు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బి వెంకన్న మాట్లాడుతూ... సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యలు వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బొగ్గు వినియోగదారుల సంస్థలు ఎన్టీపీసీ,తెలంగాణ జెన్కో,ఏపీ జెన్కో,కర్ణాటక పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ..నాణ్యత పెంపుదలకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను అభినందించారు.నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం-2,మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ క్వాలిటీ కార్పొరేట్ కె.వెంకటరమణ, జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్,ఏరియాల జీఎంలు,రీజినల్ క్వాలిటీ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లీడ్ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**- పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభం - ఆరికపూడి రఘు**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 20(నిజం న్యూస్)నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో పుస్తకపఠనంపై ఆసక్తిని పెంపొందించడం, పుస్తకాల ప్రాధాన్యాన్ని తెలియజేయడం లక్ష్యంగా వారంతా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు విశేషంగా ఆహ్వానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ఆరికపూడి రఘు, లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, ప్రధాన నిర్వాహకురాలు శోభారాణి హాజరై విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించారు.ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన పుస్తకాల ప్రదర్శనను ఏర్పాటు చేసి, సందర్శించిన విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. పుస్తకాల విలువ, చదువుతో వచ్చే దూరదృష్టి, గ్రంథాలయాల ప్రయోజనాలు వంటి అంశాలపై అతిథులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథి ఆరికపూడి రఘు మాట్లాడుతూ"గ్రంథాలయాలు జ్ఞానవితరణకు నిలయాలు. ప్రతి విద్యార్థి వారానికి కనీసం ఒకసారి అయినా గ్రంథాలయాన్ని సందర్శించే అలవాటు పెంపొందించుకోవాలి. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచన శక్తి పెరుగుదలకు మూలస్తంభం," అని అన్నారు.లీడ్ గ్రంథాలయ రూపకర్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ"పుస్తకాలంటే పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిచయం కావాలి. పఠన అలవాటు ఉన్న విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా విజయవంతులు అవుతారు," అని వివరించారు.ప్రధాన నిర్వాహకురాలు శోభారాణి విద్యార్థులకు కథా పుస్తకాలు, విజ్ఞాన సర్వస్వాలు, బాల విజ్ఞాన పుస్తకాలు తదితరాలను పరిచయం చేస్తూ వాటి ప్రత్యేకతలను వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పుస్తకాల ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి పఠనంపై మరింత ఆసక్తి వ్యక్తం చేశారు. వారోత్సవాల భాగంగా త్వరలోనే పఠన పోటీలు, కథా రచన, బుక్ రివ్యూ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి లో నలభై శాతం మంది విధులకు హాజరు కావడం లేదని, యాజమాన్యం నూట యాభై మస్టర్ల సర్క్యులర్ ను జారీ చేసింది..





రామగుండం నవంబర్ 20, ( నిజం న్యూస్) హాజరు శాతం తగ్గడంతో యంత్రాలు ఖాళీగా ఉండి బొగ్గు ఉత్పత్తి పై ప్రభావం చూపుతుంది.కార్మికుల సొంతింటి పథకానికి కమిటీ రిపోర్టు ప్రకారం అమలు చేస్తారు.సొంతింటి పథకం ఏఐటియుసి 2009 లోనే యాజమాన్యం తో మాట్లాడి అమలు చేస్తే ఆనాడు కార్మికులు మొగ్గు చూపలేదు.నేడు సొంత ఇంటి పథకం పై కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవడానికే తప్ప వారితో అయ్యేది ఏంలేదు. జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో నలభై శాతం మంది కార్మికులు విధులకు హాజరు కావడం లేదని హాజరు శాతం తగ్గించేందుకు యాజమాన్యం నూట యాభై మస్టర్ల సర్క్యులర్ ను జారీ చేసిందని,దీనిని విధులకు రెగ్యులర్ గా హాజరయ్యే వారికి మినహాయింపు ఇవ్వాలని ఈ నెల 10 న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో.. యాజమాన్యంకు సూచించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని, మాట్లాడుతూ... సింగరేణి లో ప్రతి రోజు నలభై శాతం మంది కార్మికులు విధులకు హాజరు కావడం లేదని, దీని వల్ల బొగ్గు ఉత్పత్తి పై ప్రభావం చూపడం వల్ల క్రమ శిక్షణ చర్యల కింద ఇట్టి సర్క్యులర్ ను జారీ చేయడం జరిగిందని యాజమాన్యం మొన్న జరిగిన సమావేశంలో.. పేర్కొందని ఆయన అన్నారు.ఇట్టి సర్క్యులర్ వల్ల రెగ్యులర్ గా విధులు నిర్వహించే వారిని కూడా నెలలో 16/20 మస్టర్లు చేయలేదని వారు తమ కుటుంబ సభ్యుల తో కలిసి కౌన్సిలింగ్ కు రావాలని యాజమాన్యం నోటీసు బోర్డులో పేర్కొనడం తో చాలా మంది కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారని దీనిని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తూ,16/20 కౌన్సిలింగ్ విధానం రద్దు చేయాలని కోరడం తో యాజమాన్యం అంగీకరించి ఒత్తిడి చేయమని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.అదేవిధంగా.. స్వంత ఇంటి పథకం అమలు కోసం ఏఐటియుసి 2009 లో యాజమాన్యం తో మాట్లాడి సర్క్యులర్ ఇప్పిస్తే ఆనాడు కార్మికులు ఎవరు ముందుకు రాలేదని అందుకె అట్టి సర్కులర్ ను యాజమాన్యం పక్కకు పెట్టిందని ఆయన పేర్కొన్నారు. దీని పై కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ, కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని దీని వల్ల ఒరిగేదేమీ లేదని,ఇప్పటికే దీని పై యాజమాన్యం కమిటీ వేసిందని ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా సొంత ఇంటి పథకం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్మికులు విధుల్లో ఉన్నప్పుడు కంపేనీ క్వార్టర్ తో పాటు, రిటైర్మెంట్ తర్వాత స్వంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ఏఐటియుసి 2009 లో యాజమాన్యం తో మాట్లాడి సర్క్యులర్ కూడా జారీ చేసిందని, ఆనాడు కార్మికులు ఎవరు ముందుకు రాకపోవడంతో యాజమాన్యం దానిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు.అదే విధంగా కార్మికులకు,వారి కుటుంబ సభ్యులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్లో యాజమాన్యం చే స్వంత కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని దానిని జనవరిలో ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం ప్రయత్నాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కార్మికుల కు ప్రమోషన్స్,ఖాళీ పోస్టుల భర్తీ కోసం, వివిధ సంక్షేమ పథకాలను అమలు కోసం,మారుపేర్లు విజిలెన్స్ కేసుల సమస్య పరిష్కారం కోసం,డిస్మిస్ ఐన కార్మికులకు ఒక సారి అవకాశం ఇవ్వాలని తదతర కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, కార్మికుల కు అన్యాయం జరిగితె ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, నాయకులు అక్బర్ అలీ,రంగు శ్రీను,మిట్ట శంకర్,సిర్ర మల్లికార్జున్,పొన్నాల వెంకటయ్య, పెద్దెల్లి శంకర్,పి.రవి,అజీం పాషా,పర్లపెల్లి రామస్వామి, సదానందం,సానా జలపతి,అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ ట్యాంకర్ ను ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు ......తప్పిన ప్రమాదం



జడ్చర్ల నవంబర్ 20, (నిజం చెపుతాం)44వ జాతీయ రహదారి పై ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. హైడ్రోక్లోరిన్ యాసిడ్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ ను వెనుక నుండి జగన్ ట్రావెల్ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ట్యాంకర్ లోని కెమికల్ మంటలు అంటుకునేది కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 26 మంది ప్రయాణికులు ఉన్నారు. జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు నుండి హైదరాబాద్ కు 26 మంది ప్రయాణికులతో బయలు దేరింది జగన్ ట్రావెల్ బస్సు. ఈ క్రమంలోనే జడ్చర్ల పట్టణంకి చేరుకోగానే మాచారం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ముందుగా వెళుతున్న హైడ్రోక్లోరిక్ యాసిడ్ ట్యాంకర్ ను వెనక నుండి జగన్ ట్రావెల్ బస్సు వేగంగా ఢీకొంది. దీంతో ట్యాంకర్ కెమికల్ లీకై రోడ్ మీద పడడంతో పొగలు కొమ్ముకున్నాయివెంటనే తేరుకున్న బస్సు డ్రైవర్ బస్సులో ప్రయాణికులను అప్రమత్తం చేయగా అందరూ ఎగ్జిట్ డోర్ల ద్వారా కిందికి దిగారు. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కెమికల్ లీకేజీ ద్వారా వస్తున్న పొగలను అదుపులోకి తెచ్చారు. విషయం తెలిసిన పట్టణ సీఐ కమలాకర్ ఘటనా స్థలానికి చేరుకొని ఇరువైపులా ట్రాఫిక్ ను నిలిపివేసి బస్సు ప్రమాద బాధితులను మరో వాహనంలో హైదరాబాద్ కు తరలించారు. ఈ ఘటనతో 44వ జాతీయ రహదారి పై ఇరువైపులా సుమారు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల వరుస జరుగుతున్న బస్సు ప్రమాదాలతో హడలెత్తిన ప్రజలు మరోసారి జడ్చర్లలో బస్సు ప్రమాదం జరిగి బస్సులో పొగలు వస్తున్నాడంతో మరో ఘోర ప్రమాదం జరిగిందోనని ఒకింత తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదని అటు పోలీస్ అధికారులతో పాటు పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# మట్టిపై డాంబర్ వేసి నాణ్యత లేని రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లు



జడ్చర్ల నవంబర్ 20 (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం బోడగుట్ట తండా గ్రామం పెద్దరేవల్లి నుండి దేవునిగుట్ట తండా వరకు ఒక కిలోమీటర్ మేర ఆర్%ుబీ బీటీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్కనీస ప్రమాణాలు పట్టించుకోకుండా మట్టిపై కేవలం డాంబర్ వేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం

రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ప్రజలు

# పత్తి పంటకు నిప్పు పెట్టిన రైతు



జడ్చర్ల నవంబర్ 20, (నిజం చెపుతాం) కూలీల కొరత, పెరిగిన కూలి రేట్లు, గిట్టుబాటు ధర అందక పత్తి తీయడానికి వీలు లేక విసిగిపోయిన రైతు మూడు ఎకరాల పత్తి పంటకు నిప్పు పెట్టిన సంఘటన తిమ్మాజీపేట మండలంలోని ఆవంచ గ్రామంలో గురువారం జరిగింది. గమనించిన పక్కా పొలం రైతులు మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటన మూడు రోజుల క్రితం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూలీల కొరతతో పాటు గిట్టుబాటు ధర అందక పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు

జడ్చర్ల నవంబర్ 20, (నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల పక్ష పాతి దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతా లో రూ,,18,000 వేలకోట్లు కిసాన్ నిధులను సంవత్సరా నికి రూ,,6,వేలు, చొప్పున నేటివరకు 21వ విడతగా వేసంగి పంటలు ముందు గానే వేసుకోవాలని 2 వేలరూ,,పెట్టు బడి కొరకు నిన్నటి రోజున రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసి నందుకు అదే విధంగా వరుసగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కి ముఖ్యమైన భాధ్యతతో కూడి న మూడు పదవులు ఇచ్చినందుకు గురువారం బిజెపి కార్యాలయంలో కృతజ్ఞతా భావనతో నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బి బాలకృష్ణ ఆధ్వ ర్యంలో కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ కృష్ణ, మండల అధ్యక్షులు యాట రామ క్రిష్ణ,పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్ నాథ్ గౌడ్, రమేష్ జీ మాజీ మండల అధ్యక్షులు, శ్రీ శైలం కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు,కె అంజనమ్మ పట్టణ ప్రధాన కార్యదర్శి మహిళా మోర్చా,కొండ గణపతి గుప్తా బిజెవైయం మండల అధ్యక్షులు,శివకుమార్ ఓబిసి మండల అధ్యక్షులు, వెంకట్ పట్టణ ప్రధాన కార్యదర్శి,ఎ తిరుపతి వార్చారుగ్రామఅధ్యక్షులు,పిఆంజనేయులు,ధనుంజయ,గ్యానేశ్వర్,పాలాభిషేకం చేసినారు.



# వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకొని,వివిధ కార్యక్రమాలు..





**- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో..**

రామగుండం నవంబర్ 20, (నిజం న్యూస్)వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకొని, నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా..గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో..ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి ఆవరణ పరిశుభ్రం చేశారు.స్వశక్తి మహిళలు,మెప్మా సిబ్బంది అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి, ముగ్గులతో అందంగా అలంకరించారు.ప్రభుత్వ బాలికల ఉన్నత పాటశాల విద్యార్థులు కూడా సహకరించారు. రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్,శానిటరీ జవాన్లు అశోక్,దయానంద్,మెప్మా సి ఓ శమంత,ఎకో వారియర్స్ ప్రతినిధి కరుణాకర్ వార్డు అధికారి,ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి..





**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని**

**- 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం**

**- గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా..సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

రామగుండం నవంబర్ 20, (నిజం న్యూస్)గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ,ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. మీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా..రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే,ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు.పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు.నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు,ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించలని అన్నారు.ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో..జడ్పీ సీఈఓ నరేందర్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,ఏసిపి లు రమేష్,కృష్ణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల శ్రీనివాస్ మృతికి కారకులైన బ్యాంకు సిబ్బంది పై విచారణ చేసి న్యాయం చేయాలి డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూరు నవంబర్ 20((నిజం చెప్పుతాం) తొర్రూరు నవంబర్ 20 గురువారం డివిజన్ పరిధిలోని మహబూబాద్ జిల్లా అమ్మపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ కానుక రిపోర్టర్ గౌడ సంఘం కమిటీ సభ్యులు హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్ చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున ఉదయము అకాల మరణం చెందడం జరిగింది. యూనియన్ బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల న్యాయం చేయలేదని ఆవేదనతో ఈ నెల 11వ తారీకు తెల్లవారుజామున ఉరేసుకున్న సంఘటన జరిగింది వారి సెల్లుల నుండి మెసేజ్ టైప్ చేసి మరి ఉరేసుకున్న వ్యక్తికి న్యాయం చేయాలని విశ్రాంతి భవనంలో ఈరోజు స్థానిక విలేకరుల సమావేశంలో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి మాట్లాడుతూ. కొద్దిరోజుల క్రితం యూనియన్ బ్యాంకులో అమౌంట్ వేసిన శ్రీనివాసు ఎక్కువ అమౌంట్ తీసుకెళ్లి తక్కువ ఓచర్ రావడం జరిగిందని అనేకసార్లు తిరిగిన కూడా న్యాయం చేయలేదని బాధతో మనస్థాపనతో అధికారులు ఎవరు పట్టించుకుంటూ లేరని అన్నారు. ఈరోజు



స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి పూర్తి వివరాలు చెప్పడం పూర్తి విచారణ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ తరఫున కోరడం జరిగింది. ఎస్ఐ విచారణ చేసి న్యాయం చేస్తామని అన్నారు. యూనియన్ బ్యాంకు పై అధికారులు ఈ విషయంపై స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్. మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్. జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య.వీరస్వామి. చంటి. తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన గోశాలలో ఆధ్యాత్మిక శోభ



**- వైభవోపేతంగా తులసి దామోదర కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం**

**-హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల**

యాదగిరిగుట్ట,నవంబర్20(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలలో తులసీ దామోదర కల్యాణం మరియు శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గత సంవత్సరం గోశాలలో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించడం జరిగింది.ఆ నాటి నుంచి, ఆ మొక్కల పెంపకం మరియు వాటి పూర్తి బాధ్యతను ఎస్పీఎఫ్ డిపార్ట్మెంట్ పర్యవేక్షిస్తోంది.కార్యక్రమం అనంతరం వనమహోత్సవానికి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకట్ రావు, ఎస్పీఎఫ్ కమాండెంట్ ఎన్ శ్రీనాథ్,యాదాద్రి ఏసీపీ శ్రీనివాస నాయుడు, ఎస్పీఎఫ్ ఆర్ ఐ కే.శేషగిరి రావు,ఆలయ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుంటే ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తాం

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్.**



తొర్రూరు నవంబర్ 20(నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపలగిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయకుంటే అన్ని పార్టీలను ప్రజాసంఘాలను ఏకం చేసి ఉద్యమాలను ఉదృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ లు హెచ్చరించారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ రోజు రిలే దీక్షలకు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు జిల్లా కమిటీలు సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్ లు మాట్లాడుతూ మహిళవని భారీ మెజారిటీతో గెలిపించుకొని మహిళలకు మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని భావిస్తే ఏడు నెలలుగా ఇల్లు లేని నిరుపేదలు ఇండ్లు పంచాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వానికి అధికారులకు దున్నపోతు మీద వాన పడ్డచందంగా ఉందని విమర్శించారు. 7 రోజుల నుండి మహిళలు రిలే దీక్షలు చేస్తుంటే వారి ముందు నుండి ప్రజలు కట్టిన పన్నుల డబ్బులతో ఏసీ కార్లలో తిరుగుతూ మహిళలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రిలే దీక్షల వద్దకు వచ్చి ఇల్లు లేని నిరుపేద మహిళలకు ఇండ్లను పంచుతామని హామీ ఇస్తే బాగుంటుందని లేకపోతే రోడ్లమీద తిరగనివ్వకుండా మహిళలు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సిపిఎం పట్టణ కార్యదర్శి, కొమ్మనబోయిన యాకయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు దర్గయ్య, జమ్మల శ్రీనివాస్, బొల్లం మమత, పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, దస్తరి వెంకటేష్ భాగ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, అరుణ, వరలక్ష్మి, శ్రీలత, షమీనా, అమీనా, రేణుక, మంజుల, ఇల్లు లేని నిరుపేదలు నర్కుటి సమ్మక్క, పత్రి భద్రమ్మ, తులసమ్మ, ఆలకుంట్ల వెంకటమ్మ, చెడుపాక శారద, నాగమణి, వంగాల లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ





**- పూజ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 20(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో గురువారం రోజు ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పడిపూజ దాత మనీష్ స్వామి పడిపూజ నిర్వాహకులు సాధు ఉపేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పడిపూజలో పాల్గొని అయ్యప్ప దీక్ష దారణ చేసిన వారితో కలిసి భిక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్తీక మాసం మొదలు గత నెల 20వ తేదీ నుండి పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యంగా దాత చిన్న స్వాతి మహేష్ గార్లు ప్రతిరోజు అన్నదానం చేయడం అభినందనీయమని,ఆలయంలో ఆకాశదీపం మరియు కార్తీకమాస ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు చేయడం శుభ సూచకమని ఈరోజు కార్తీక మాసం చివరి రోజూన ఇంత పెద్ద ఎత్తున పడిపూజ అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు దేవరకొండ నరసింహ చారి,కాలేరు లక్ష్మణ్,పోల శ్రీనివాస్ గుప్తా,బచ్చు నరేందర్,నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,దర్గాయి హరి ప్రసాద్,చల్ల గురుగుల రఘుబాబు,మాయ ప్రభు,భూషపాక రవి,దర్గాయి దేవేందర్,ధర్మకర్తలు కాల్యా స్వాతి,సోమ రవీందర్ రెడ్డి,నరాల జంగయ్య,బచ్చు రాజు,పూజారి కప్పగంతుల ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిల్వచేసిన రెండు ఇసుక డంపులు స్వాధీనం

**- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**

చౌటుప్పల్,నవంబర్20(నిజం చెపుతాం): అక్రమంగా ఇసుకను డంపు చేసి,అధిక ధరలకు అమ్ముతున్న సంఘటన చౌటుప్పల్ మండల పరిధిలో చోటుచేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలో గురువారం పాక లక్ష్మణ్ మరియు దోనూరి జనార్దన్ రెడ్డి లు వారి వ్యవసాయ భూమిలో ఇసుకను అక్రమంగా నిలువ చేసి అమ్ముతున్న సమాచారంతో అక్కడికి వెళ్లగా సుమారు 30 టన్నుల ఇసుక డంపులు రెండింటిని పోలీసు సిబ్బంది కనుగొన్నారు.వెంటనే ఆ యజమానుల వివరాలు తెలుసుకోగా డి నాగారం గ్రామానికి చెందిన పాక లక్షన్,దోనూరి జనార్దన్ రెడ్డిలు అని తెలుసుకొని,ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తక్కువ ధరకు కొనుగోలు చేసి,ప్రజలకు అధిక ధరలకు అమ్ముతూ అధిక లాభార్జన పొందుతూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తున్నారు.కావున ఇసుక డంపు యజమానులపై ఎస్సై కే.ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించామని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్20 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి,శివదీక్ష మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.11వ రోజైన గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కానుగు నర్సింహ-పర్వతమ్మ దంపతులు,వారి కుమారులు సాయిరాం,శివరాం,రఘురాం,లతో కలిసి స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందారపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,ఉష్కగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 29న ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 20(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని 700 సర్వే నెంబర్లు 107 మందికి పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న జాగలు చూపించకపోవడం అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఈనెల 29న ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలని గుడ్ సేవాసుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ మాట్లాడుతూ...గతంలో నాలుగు నెలల క్రితం పట్టాలి ఇచ్చిన స్థలంలో గుడిసెలు వేసుకున్నారు అధికార యంత్రాంగం సబ్ కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో పోలీసుల సమక్షంలో గుడిసె వాసులతో సిపిఎం నాయకులతో చర్చలు జరిపి నెల రోజులలో జాగాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ స్థలాన్ని సర్వే చేసి కూడా నెల 15 రోజులు అవుతున్నా ఇంతవరకు స్థలాలు చూపించడం లేదు అట్టి స్థలంలో 100 గజాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి సర్వే చేసి అందరికీ ఇల్లు మంజూరు చేసి కట్టివ్వాలని సిపిఎం పార్టీ కోరుతున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యవర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి పట్టణ నాయకులు వోల్దాస్ అంజయ్య గుడిసె వాసుల సంఘం నాయకులు పిట్టల చంద్రశేఖర్,నాగరాజు,లింగం,కళమ్మ, నాగలక్ష్మి,రేణుక, సుజాత అనిత తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరి రోడ్డును బాగుచేయరా సారూ...?

**- చినుకు పడితే చిత్తడే,**
**- గుంతల మయంగా రోడ్డు.**
**- పాదాచారులు వాహనదారులు, రైతులకు తీవ్ర ఇబ్బంది.**
**- బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బీ ఓర్సు ముత్యాలు.**



డిండి నవంబర్ 20 నిజంచెపుతాం:డిండి మండలపరిధిలోని వావిల్ కోల్ (వడ్డేరగూడెం ఆవాసాము) నుండి బ్రాహ్మనపల్లి బీ టీ రోడ్డును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు అధికారులను కోరారు. ఇప్పటికే ఈ రోడ్డు గుండా వాహనాదారులు ప్రజలు ప్రయాణికులు రైతులు ప్రయాణం చేయాలంటే చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కంకర డస్ట్ పోసి అలాగే వదిలేసారని బీటి వేయడం మర్చిపోయారని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కంకర తేలి రోడ్డు మొత్తం గుంతల మయంగా బురదా నీటితో నిండిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, చినుకు రాలితే చిత్తడే అన్నట్లు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేయాలంటే వాహనదారులు పాదాచారు లు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వడ్డెర గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు తెలిపారు. వీలైనంత త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఈ సందర్భంగా కోరారు.

# ఆలేరు నుంచి హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన చేనేత కార్మికులు



ఆలేరు, నవంబర్ 20 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరగనున్న ధర్నాలో పాల్గొనేందుకు ఆలేరు నుండి చేనేత కార్మిక సంఘం నాయకులు,కళాకారులు భారీ సంఖ్యలో బయలుదేరారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయంటూ తీవ్రంగా విమర్శలు గుప్పించారు.ఎన్నో నైపుణ్యం, ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న చేనేత కార్మికులు,పాలకుల వైఫల్యాల కారణంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సహకార వ్యవస్థ కుప్పకూలిపోయిన పరిస్థితి,నేసిన బట్టలు అమ్మకాలు లేకపోవడం,నిరంతరం పనిచేసినా పూటగడవక అప్పుల బారం పెరిగి ఆత్మహత్యల దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.చేనేత పరిశ్రమ నిలదొక్కుకునేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఆలేరు చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా సహకార సంఘాలను పునరుద్ధరించడంతో పాటు,వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, నేతన్న బీమా, త్రిఫ్ట్ పథకాల చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.చేనేత సమాజ సమస్యలపై ప్రభుత్వం స్పందించేలా గురువారం జరుగుతున్న కమీషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొని నిరసనను బలపరచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు గట్టు రాజు,మెరుగు శ్రీధర్,నాయకులు చెన్న రాజేశ్,బేతి ఉప్పలయ్య,బేతి శ్రీనివాస్,బండ లక్ష్మీనారాయణ,చింతకింది మార్కండేయ,మహేశ్వరం ఆంజనేయులు,పాము మార్కండేయ,బిరు శ్రీనివాస్,చింతకింది సిద్ధులు,ఏల చంద్రమౌళి,వెంకటేష్,అమృతం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 న రామచంద్రపురంలో జాబ్ మేళా-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.... నవంబర్ 20..,నిజం చెపుతాం న్యూస్..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 22 న శనివారం ఉదయం 9 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో జస్ట్ డయల్ కంపెనీలో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బీపీఓ పోస్టులకు 18 నుండి 30 సంవత్సరాలు కల్గిన ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/ పురుష అభ్యర్థులకు 2.4 %ఆ్రాూ% జీతముతో కాకినాడ, రాజముండ్రి, వైజాగ్, హైదరాబాద్లో పని చేయుటకు. అలాగే లాక్సోన్స్ బేబీ వరల్డ్ కంపెనీ లో స్టోర్ ఇంచార్జి, సేల్స్ ప్రమోటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ మేనేజర్, సేల్స్ ఇంచార్జి, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ పోస్టులకు 18 నుండి 28 సంవత్సరాలు కల్గిన టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ ,ఎం బి ఏ విద్యార్హతలు ఉన్న స్త్రీ/ పురుష అభ్యర్థులకు 10 వేలు నుండి 25 వేలు వరకు జీతముతో మండపేట, రావులపాలెం, కాకినాడ, రాజముండ్రి, తుని, పెద్దాపురం, ఏలేశ్వరంలో పని చేయుటకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయాని పేర్కొన్నారు.రామచంద్రపురం కేవిఆర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు జరిగే ఈ ఇంటర్వ్యూలు వినియోగించు కోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్

# ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు

**- రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు.**

కాకినాడ, నవంబర్ 20 (నిజం ప్రతినిధి): జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్ల వద్ద విధులు నిర్వహించే కస్టోడియన్ అధికారులతో డీఆర్వో వెంకటరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులు వద్ద కస్టోడియన్ అధికారి నిర్వర్తించాల్సిన విధులు, రైతు సేవ కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యానికి ఎకనాలజీమెంట్ జారీ చేయడం అంటే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు 269 రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించడం జరిగిందన్నారు. సమావేశంలో పౌరసర ప్రవసంస్థ డీఎం ఎం దేవులా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, డీఎస్డీటీలు, కస్టోడియన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా



**- కూటమి ఎన్నికల హామీని నెరవేర్చే వరకు పోరాటా లు చేస్తూనే ఉంటాం...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కాకినాడ జిల్లా, కాకినాడ కలక్టరేట్ : ఏపీ బిల్డింగ్ మరియు, ఇతర కన్స్ట్రక్షన్ ల యూనియన్ వర్కర్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ షాన్ మోహన్ కు స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేయగా, పరిష్కరిస్తామని తెలిపారని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు లు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ఎన్నికల సమయంలో భాగంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని పేర్కొన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయడానికి 18 నెలల సమయం ఎందుకు పడుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల కుటుంబాలు ఆర్థిక సహకారం కోసం ఎదురు చేస్తున్నాయని, అందుకు ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే కార్మికులు దాచుకున్న నిధులు 3 వేల కోట్లు సంక్షేమ బోర్డులో నిల్వ ఉన్నాయని, ప్రమాదాలు, అనారోగ్యంతో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు బోర్డు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని, తక్షణం 1214 మెమో సర్కులర్ రద్దుచేసి సంక్షేమబోర్డు పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతీ భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని కలుస్తూ కూటమి ప్రభుత్వ తాత్సారాన్ని, నిర్లక్ష్యాన్ని వివరిస్తామని, భవన నిర్మాణ కార్మికుల ఓట్లే పంచాయితీ తీర్పును ప్రభావితం చేయనున్నాయని హెచ్చరించారు. ఇసుక, సిమెంట్, ఐరన్ అందుబాటు రేట్లలో ఉన్నా కూడా నిర్మాణాలు జరగక కార్మికులకు ఉపాధి కరువయ్యిందని, తక్షణం ఇళ్ల నిర్మాణానికి లోన్లు మంజూరు చేయడం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. ఇప్పటికైనా చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్మికుల హెచ్చరికను పట్టించుకోకపోతే మంత్రులను తిరగనివ్వకుండా అడ్డుకుంటామని, అంతవరకు తెచ్చుకోకుండా పెండింగ్ క్లైములు, బోర్డు పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సంఘం నాయకులు తెలగరెడ్డి జీవా, ఆకుల సత్యన్నారాయణ, వెల్లంకి సత్యన్నారాయణ, చీకట్ల సాంబశివ, సీరం సత్తిబాబు, కొల్లి సత్తిబాబు, బోరా సత్తిబాబు, పప్పుల వీరబాబు, వీసం ఆనందరావు, దేగల సత్యన్నారాయణ, కరణం విశ్వనాథం, గడిగట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్, కరాటే పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..

కాకినాడ, నవంబర్ 20 (నిజం ప్రతినిధి):కాకినాడ సురేష్ నగర్ లో గల జాయ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 3వ.తరగతి చదువుతు, అతి తక్కువ సమయంలో "స్కేటింగ్" నేర్చుకొని జాతీయ స్థాయికి ఎంపిక కంకటాల నిహారికను, 4వ.తరగతి చదువుతున్న కారే మోక్ష ఆదిత్య 8వ.తరగతి చదువుతున్న "కారే.రేవంత్" జాతీయ స్థాయి కరాటే పోటీలు (కటాస్) లో ప్రథమ బహుమతి, (కుముటి) లో ద్వితీయ బహుమతులు గెలుచుకున్న సందర్భంగా గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గెలుపొందిన టోపీలను జిల్లా కలెక్టర్ కు చూపించారు. ఇదే స్ఫూర్తితో పట్టుదలతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతినిధులు గుత్తుల సుశీల, కొవ్వాడ నాగేశ్వరావు, పేరెంట్ అసోసియట్. సాపే.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు దోచుకోవడం ఆపండి పథకాల అమలు చేయండి

**- తెలంగాణ రాష్ట్రం వలె ఆంధ్ర రాష్ట్రంలో నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**




కాకినాడ, నవంబర్ 20 (నిజం ప్రతినిధి):ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని అడ్డాల వద్ద నిరసన తెలియజేయాలని యూనియన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా బుధవారం ఉదయం తెల్లవారుజాము నుండి కార్మికుల అడ్డాల వద్ద కిషోర్ అధ్యక్షతన బోర్డును అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని,నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ నిరసనలకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికుల అడ్డాలు కొండయ్యపాలెం, శాంతినగర్ , గుడారిగుంట, లక్ష్మీ నగర్ , భానుగుడి , సర్పవరం , గ్లాస్ హౌస్ సెంటర్ తదితర కార్మికులు అడ్డాల వద్ద నిరసనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.కన్స్ట్రక్షన్ రంగంలో వసూలు చేస్తున్న 1 వన్ శాతం సెస్ నిధులను దోచుకోవడం ఆపండి అని, 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, పథకాల అమలు చేయాలని ఆయన అన్నారు.వన్ శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాల కొరకే వసూలు చేస్తున్నారని, ఆ సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేసే వరకు బోర్డు ద్వారా పథకాల అమలు చేసే వరకు ఈ కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోహెల్ ఖాన్ ,సూరిబాబు, రమేషు, బాలకృష్ణ, వెంకటరమణ, కృష్ణ, గురుమూర్తి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..



కాకినాడ నవంబర్ 20 (నిజం ప్రతినిధి) గురువారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీప్యాడ్ ల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈవీఎంల గోదాము చుట్టూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి







**- తెలంగాణ రాష్ట్ర జీపీ శివదర్ రెడ్డి,ఐపీఎస్.**
**- ప్రజలకు పారదర్శక సేవలందించాలన్న డిజిపి**
**- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన**
**- పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర దృశ్య సమీక్షా సమావేశం**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు.గురువారం రోజు డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో దృశ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ, శ్రీ రావుల గిరిధర్,ఐపీఎస్. వివరించారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు.ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సీఐ,కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్, సిఐ, నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై,తిరుపతి రెడ్డి, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ గర్ల్స్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి



**-ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్**

తొర్రూరు నవంబర్ 20(నిజం చెప్పుతాం)తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబా జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని అదే విధంగా విద్యార్థులతో మొక్కలు తీయించడం వల్ల విద్యార్థుల చేతులకు బొబ్బలు రావడం జరిగిందని అన్నారు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు సమయపాలన పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. హాస్టల్లో సరిపడా వర్కర్ లేకపోవడం వల్ల విద్యార్థులతో వంట చేయిస్తున్నారని తక్షణమే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మార్వో ఆర్ఐ ఫుడ్ ఇన్స్పెక్టర్లు సోషల్ వెల్ఫేర్ ని సందర్శించి తక్షణమే ప్రైస్ ని వెనక్కి తీసుకొని నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కార్యదర్శి బోడపూర్తి మహేష్, మహబూబాబాద్ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ రేవెల్లి శృతి, సమీర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అవగాహన సదస్సు



**- టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్, నవంబర్,20, క్రైమ్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్) గురువారం ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో ఆన్లైన్లో జరుగు మోసాల పట్ల అప్రమత్తత, మాదక ద్రవ్యాల నిర్మూలన పై చైతన్యం కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్లో నిర్వహించారు టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి విద్యార్థునిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు మంచి ఆత్మవిశ్వాసం కలిగి ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలని, ఇతర వ్యామోహాలకు లోనై జీవితాలు ఆగం చేసుకోవద్దని, చదువునేర్పిన గురువులకు, తల్లి తండ్రులకు మంచిపేరు తేవాలని మరియు సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియపరచినారు, ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు మాదకద్రవ్యాలకు ఎవరు అలవాటు కాకుండా మీ జీవితాలను మీరే కాపాడుకోవాలి మత్తుకు అలవాటై ఎంతోమంది వారి జీవితాలను వారే పతనం చేసుకున్నారు ఎవరు మత్తుకు అలవాటై తమ తల్లిదండ్రులను శోకసద్రంలో ఉంచొద్దని కోరారు ఈ కార్యక్రమంలో సుమారు 250మంది విద్యార్థులు స్కూల్ యాజమాన్యం టీచర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేయాలి

**- రాష్ట్ర ఆబ్కారీ,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,**
**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)ఇందిరా మహిళా శక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన ప్రతి పేద మహిళకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. అధికరణ ఆదేశించిన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి గార్లు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో వారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వరి కొనుగోలు పై ఐ.కే.పి., సహకార సంఘం కొనుగోలు కేంద్రాల . యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియం లతో సమీక్ష నిర్వహించారు.రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం , తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, శంకర్ నాయక్, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఎపీఎం లు, ఎ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని**
**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ రావుల గిరిధర్**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడితే, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. విడతల వారీగా పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ఎన్ని ఫేస్ లు, ఏ ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు.సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలోహాఁ ఎస్పి వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిపిఒ తరుణ్ చక్రవర్తి, డిఎల్పిఒ రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల మహాసభను విజయవంతం చేయాలి..

**- గోప్లాపూర్ గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కేతపల్లి లక్ష్మీనారాయణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 20 (నిజం చెపుతాం)మత్సకారుల దినోత్సవం మహాసభ నవంబర్ 21న కొల్లాపూర్ లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పానగల్ మండల్ గోప్లాపూర్ గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కేతపల్లి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు మిద్దె రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్ష,ఉపాధ్యక్షులు మాట్లాడుతూ,,ఈనెల 21న కొల్లాపూర్ జరగబోయే మత్సకారుల దినోత్సవం మహాసభకు,గ్రామ, మండల,కొల్లాపూర్ నియోజకవర్గస్థాయి మత్స్యకారులు సంఘం నాయకులు భారీగా తరలిరావాలన్నారు. రాజ్యం ఏలిన మత్స్యకారులందరూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని మత్స్యకారుల సమస్యలు పరిష్కారం కావాలంటే మత్స్యకారులు సంఘటితం అయ్యి ముందుకు రావాలన్నారు.ఈ మహాసభకు రాష్ట్ర, జిల్లా మత్స్యశాఖ ముఖ్య నాయకులు,మత్స్యకారుల సంఘం సంఘటితం కోసం సభలో డాక్టర్ పగిడాల శ్రీనివాస్ సంఘం అభివృద్ధి కొరకు ముఖ్య సమాచారం ప్రసంగిస్తున్నారన్నారు.కొల్లాపూర్ లో జరిగే మహాసభకు మత్స్యకారులు,యువకులు, మహిళలు, సంఘం నాయకులు, పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రకటనలో పిలుపునిచ్చారు.

# తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

**త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం**
**కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్**
**ఇంగ్లీషులో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్**

స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.